



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు**
- సీఐఐ సదస్సులో పాల్గొననున్న సీఎం

2

**నిన్ను చూసి గర్విస్తున్నాం**
- తిలక్‌వర్మకు సీఎం చంద్రబాబు ప్రశంస

2



# దుర్గమ్మ కరుణతో రాష్ట్రం సుభిక్షం

- చల్లగా చూడాలని అమ్మవారిని ప్రార్థించా
- ఆలయ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి
- ప్రభుత్వం చేసే మంచి పనులకు అమ్మవారి దీవెనలు ఉండాలి
- దసరా అంటే విజయవాడ గుర్తొచ్చేలా ఉత్సవాలు
- ఇంద్రకీలాద్రిపై సీఎం చంద్రబాబు
- దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు

3

*మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కనకదుర్గ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా, ఆరోగ్యంగా ఉండేలా చూడాలని దుర్గమ్మను కోరాను. దసరా నవరాత్రుల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు చేపట్టిన చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. గుడి ప్రాంగణానికి వెళ్లగానే సామాన్య భక్తుల నుంచి వచ్చిన ఆధ్యాత్మిక స్పందన నాకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగించింది. వారిలో ఉత్సాహం, సంతోషం శాశ్వతంగా ఉండాలని అమ్మను కోరుకున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేసేలా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయాలని అమ్మలగన్న అమ్మను ప్రార్థించాను. జై దుర్గాభవానీ!*

**- సీఎం చంద్రబాబు**

# ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు



- రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం
- అక్టోబర్ 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ
- ఆయా రంగాలపై శాఖలవారీగా ప్రచారం
- విద్యార్థులకూ అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు
- 19న జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు
- జీఎస్టీ ఉత్సవ్‌పై కేబినెట్ సబ్‌కమిటీతో సమీక్షలో సీఎం చంద్రబాబు

2

## తమ్ముడు తిలక్ బహుమతి.. నాకెంతో ప్రత్యేకం

- అతడి చేతులమీదుగానే తీసుకుంటా
- మంత్రి నారా లోకేష్





అమరావతి (చైతన్యరథం): ఆసియా కప్ ఫైనల్ హీరో, భారత క్రికెటర్ తిలక్ వర్మ.. మంత్రి లోకేష్‌కు ప్రత్యేక బహుమతి ఇవ్వనున్నాడు. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌ను ఓడించి భారత్ తొమ్మిదవ సారి ఛాంపియన్‌గా నిలిచింది. ఈ మ్యాచ్‌లో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ హాఫ్ సెంచరీ చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ గెలుపు తర్వాత మంత్రి లోకేష్‌కు ప్రత్యేక బహుమతిని ఇవ్వనున్నట్లు తిలక్ వర్మ తెలిపాడు. 'లోకేష్ అన్నా నీ కోసం ప్రత్యేక బహుమతి' అంటూ తన క్యాప్‌ను చూపిస్తూ ఎక్స్‌లో తిలక్ పోస్ట్ చేశాడు. మ్యాచ్‌లో ఆడిన క్యాప్‌ను ఎంతో ప్రేమతో లోకేష్‌కు ఇస్తున్నట్లు తెలిపాడు. ఆ క్యాప్‌పై 'లవ్ యూ లోకేష్ అన్నా' అంటూ రాశాడు.

తిలక్ వర్మ బహుమతికి మంత్రి లోకేశ్ ముగ్ధుడయ్యారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. తమ్ముడు తిలక్ వర్మ బహుమతి నాకెంతో ప్రత్యేకమైంది. స్వదేశానికి వచ్చాక అతడి చేతుల మీదుగానే క్యాప్ తీసుకుంటానని పేర్కొన్నారు. క్యాప్‌పై తిలక్ వర్మ సంతకం చేస్తున్న వీడియోను ఈ సందర్భంగా లోకేష్ షేర్ చేశారు. ఆసియా కప్ ఫైనల్లో తిలక్ వర్మ 69 పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే.

## ప్రతి చెరువు నిండాలి... భూగర్భ జలాలు పెరగాలి



- కరువు రహిత రాష్ట్రమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్లు, అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం

4

## ఇంధన రంగాన్ని గాడిన పెట్టాం

- విద్యుత్ భారం తగ్గిస్తున్నాం
- ఎక్స్‌లో సీఎం చంద్రబాబు

5

## దేశానికే స్ఫూర్తిదాయకం

- పారా వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గర్వకారణం
- శీతల్‌దేవికి సీఎం చంద్రబాబు అభినందనలు

3

## పండుగ వేళ విద్యార్థులకు కానుక

- పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు
- గత ప్రభుత్వ బకాయిలు మొత్తం చెల్లింపు
- సర్టిఫికెట్ల పంపిణీలో ఇబ్బందుల తొలగింపు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

7

## ఏపీలో పెట్టుబడులు పెట్టండి

- దక్షిణకొరియా కంపెనీలతో మంత్రుల భేటీ
- విశాఖ సీఐఐ సదస్సుకు రావాలని ఆహ్వానం
- రెండోరోజూ సియోల్‌లో కొనసాగిన పర్యటన

6

## సహిత విద్యలో ఏపీ ముందుండాలి

- అడ్వైజరీ కమిటీ దిశానిర్దేశం

5

చైతన్యరథం

# ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

- రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం
- అక్టోబర్ 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్స్‌తో ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ
- ఆయా రంగాలపై శాఖలవారీగా ప్రచారం
- విద్యార్థులకూ అవగాహన కల్పించేలా పలు కార్యక్రమాలు
- 19న జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు
- జీఎస్టీ ఉత్సవ్‌పై కేబినెట్ సబ్‌కమిటీతో సమీక్షలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ పేరిట జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ...ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.

### థీమ్‌ల వారీగా విస్తృత ప్రచారం

అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. ఈ నెల 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా–ఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

### విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా..

జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ–కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిధ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

### జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు

జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వచ్చే 19వ తేదీ వరకు రేడియో, టీవీ, మీడియా, సోషల్ మీడియా, పత్రికా, సినిమా థియేటర్లు వంటి ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సీఎం సూచించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా జీఎస్టీ 2.0 ఫలాలు తెలిసేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎస్ విజయానంద్, అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీకి ముఖ్యమంత్రి చంద్రబాబు

**- సీఐఐ సదస్సులో పాల్గొననున్న సీఎం**

అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. ఉదయం 10.15 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయలుదేరి మధ్యాహ్నం 12.50 గంటలకు ఆయన ఢిల్లీ చేరుకోనున్నారు. విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో సీఐఐతో కలిసి నిర్వహించనున్న పెట్టుబడుల సదస్సుకు పారిశ్రామిక వేత్తలను సీఎం ఆహ్వానించనున్నారు. భాగస్వామ్య సదస్సుకు దేశ విదేశాల్లోని పెట్టుబడిదారులను ఆహ్వానించేందుకు ప్రభుత్వం రోడ్‌షోలు నిర్వహిస్తూ పారిశ్రామిక వేత్తలను ఇప్పటికే ఆహ్వానిస్తోంది. ఈ క్రమంలో ఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో సదస్సు నిర్వహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం 4.45 గంటలకు ఐటీసీ మౌర్యలో జరిగే సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్రమంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్‌తోనూ సీఎం భేటీ కానున్నారు. రాత్రికి ఢిల్లీలోనే సీఎం బస చేయనున్నారు.

### 1న గజపతినగరంలో పేదల సేవలో కార్యక్రమం

అక్టోబర్ 1వ తేదీన విజయనగరంజిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటిస్తారు. ఢిల్లీ నుంచి నేరుగా విశాఖపట్నం చేరుకుని అక్కడి నుంచి గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామానికి చేరుకుంటారు. అక్కడ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా పేదలసేవలో కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.40 గంటలకు పార్టీ కార్యకర్తలతో సీఎం సమావేశమవుతారు. సాయంత్రం అమరావతి చేరుకుంటారు.

## నిన్ను చూసి గర్విస్తున్నాం

**- తిలక్‌వర్మకు సీఎం చంద్రబాబు ప్రశంస**

అమరావతి (చైతన్యరథం): ఆసియా కప్ ఫైనల్లో పాకిస్థాన్‌పై అద్భుతంగా ఆడి భారత్‌ను విజయతీరాలకు చేర్చిన తెలుగు యువ కెరటం తిలక్ వర్మను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎంతటి స్టార్! మన తెలుగు కుర్రాడు తిలక్ వర్మ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌తో పిచ్ ని పూర్తిగా సొంతం చేసుకున్నాడు, భారత్‌ని విజయపథంలో నడిపించాడు! ఒత్తిడిలో ప్రశాంతత కూడిన అతడి ప్రతిభావంతమైన ఆటతీరు స్ఫూర్తిదాయకం. తెలుగు కుర్రాళ్లలో కనిపించే ఉత్సాహం ఇదే. చాలా బాగా ఆడావు. తిలక్, నిన్ను చూసి మేమంతా గర్విస్తున్నామని సీఎం చంద్రబాబు అభినందించారు.




### దేశ క్రికెట్‌లో అద్భుత ఘట్టం

ఆసియాకప్‌ను గెలుచుకున్న టీమిండియాకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్తాన్ పై భారత్ సాధించిన విజయం అద్భుతమైనది. టీం వర్క్‌తో, అంకితభావంతో, స్ఫూర్తినిచ్చేలా ఆడిన టీమిండియా ఆసియా కప్ చేజిక్కించుకుంది. దేశం గర్వించదగ్గ క్షణాలివి. ఇండియన్ క్రికెట్‌లో ఈ గెలుపు ఓ అద్భుతమైన ఘట్టమని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

## దేశానికే స్ఫూర్తిదాయకం

- పారా వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం గర్వకారణం
- శీతల్‌దేవికి సీఎం చంద్రబాబు అభినందనలు






అమరావతి (చైతన్యరథం): పారా వరల్డ్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం గెలిచిన శీతల్ దేవికి సీఎం చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ స్వర్ణ పతకం గెలవటం ద్వారా అనుకున్నది సాధించాలనే పట్టుదల, మనో సంకల్పమే అన్నింటికన్నా గొప్ప సామర్థ్యాలని దేశ ముద్దుబిడ్డ, 18 ఏళ్ల శీతల్‌దేవి నిరూపించిందన్నారు. ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచి చారిత్రాత్మక స్వర్ణం గెలుచుకున్నందుకు నేను ఆమెను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ఆమె ప్రయాణం మనందరికీ స్ఫూర్తిదాయకం. మేమంతా మిమ్మల్ని చూసి గర్విస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.

చైతన్యరథం



# దుర్గమ్మ కరుణతో రాష్ట్రం సుభిక్షం

- చల్లనిచూపు కోసం అమ్మవారిని ప్రార్థించా
- ఆలయ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి
- ప్రభుత్వం చేసే మంచి పనులకు అమ్మవారి దీవెనలు ఉండాలి
- దసరా అంటే విజయవాడ గుర్తొచ్చేలా ఉత్సవాలు
- ఇంద్రకీలాద్రిపై సీఎం చంద్రబాబు
- దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు



విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిని అభివృద్ధి చేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం సందర్భంగా సోమవారం ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను సీఎం దంపతులు దర్శించుకున్నారు. తొలుత సీఎం చంద్రబాబు ఆలయానికి చేరుకోగానే మంత్రులు ఆనం రాంనారాయణ రెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, దేవదాయ శాఖ కమిషనర్, దేవాలయ పాలక మండలి ఛైర్మన్, ఈవో, ఆలయ కమిటీ సభ్యులతో పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం చంద్రబాబుకు వేద పండితులు పరివట్టం చుట్టారు. అనంతరం ప్రభుత్వం తరపున అమ్మవారికి ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దర్శానానంతరం ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి..తీర్ధ ప్రసాదాలు అందించారు. సీఎంకు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రి ఆనం అందించారు.

## ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలి

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలకు సేవలందిస్తున్నట్టు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రభుత్వం తరపున దుర్గమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నాను. రాష్ట్ర ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని అమ్మవారిని కోరుకున్నాను. దుర్గమ్మ దయతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది.. ప్రాజెక్టులన్నీ జలకళతో ఉన్నాయి. ప్రజలంతా ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలి...రాష్ట్ర సంపద పెరగాలి. నవరాత్రుల సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు దుర్గమ్మను దర్శించుకుంటున్నారు. మూలా నక్షత్రం నాడు ఒక్క రోజే 1.20 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశాం. పవిత్రతను కాపాడుతూ ఎక్కువ మందికి దర్శన భాగ్యం కల్పించేలా ఏర్పాట్లు చేశాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం, వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించామని సీఎం చెప్పారు.

## ఘనంగా పుష్కరాల నిర్వహణ

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. ప్రజలకు సేవ చేస్తున్న కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను దుర్గమ్మ ఆశీర్వదించాలని కోరుకున్నాను. 2014-19 మధ్య కాలంలోనే దుర్గగుడి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం. నేడు మళ్లీ అభివృద్ధి పనులు చేస్తున్నాం. ఒకేసారి 1,500 మందికి సరిపడేలా రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం నిర్మిస్తున్నాం. ఆరు నెలల్లో దీన్ని అందుబాటులోకి తెస్తాం. రూ.27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని మూడు నెలల్లో పూర్తి చేస్తాం. రూ.5 కోట్లతో పూజా మండపం, దాతల సహకారంతో యాగశాల నిర్మిస్తాం. రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ వంటి వాటిని ఐదు నెలల్లో పూర్తి చేస్తాం. 2027 గోదావరి, 2028 కృష్ణా పుష్కరాలు కూడా ఘనంగా నిర్వహిస్తాం. ప్రభుత్వం చేసే మంచి పనులకు దుర్గమ్మ దీవెనలు ఉండాలి. దసరా సందర్భంగా విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తున్నాం. దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా కార్యక్రమాలు చేపట్టాం. తిరుమల కొండపై ఉన్నంత స్థలం..ఇంద్రకీలాద్రిపై లేదు. విజయవాడ నగరంలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలి. అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నాం. ఆదాయం లేని దేవాలయాలకు ప్రభుత్వం నిధులు ఇస్తోందని ముఖ్యమంత్రి వివరించారు.









చైతన్యరథం

# ప్రతి చెరువు నిండాలి...
# భూగర్భ జలాలు పెరగాలి

- కరువు రహిత రాష్ట్రమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్లు, అధికారులకు సీఎం చంద్రబాబు నిర్దేశం



అమరావతి (చైతన్యరథం): మరో నెల రోజులు మాత్రమే వర్షాలు పడే అవకాశం ఉన్నందున ఈ లోపుగానే రాష్ట్రంలోని రిజర్వాయర్లతో పాటు అన్ని చెరువులను నింపాలని జిల్లా కలెక్టర్లు, జలవనరుల శాఖ అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అన్ని చెరువులను అను సంధానిస్తూ ఈ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. భూగర్భ జలాలు పెరగాలి, కరువు అనేది తలెత్తకూడదని... దీనికి జిల్లా కలెక్టర్లే బాధ్యత తీసుకోవాలని సీఎం చెప్పారు. రాయలసీమ వరకు చూస్తే ఇంకా 9 టీఎంసీల నీటిని చెరువుల్లో నింపాల్సి ఉందన్నారు. ఒక పక్కన కృష్ణా, గోదావరి నుంచి రోజూ వేల క్యూసెక్కుల కొద్దీ వరద జలాలు సముద్రంలో కలుస్తుంటే... మరోవైపు 200 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు పోరాడాల్సి వస్తోందని... నీటి విలువను గుర్తించి పనిచేయాల న్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్లు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గతంలో అన్నాహజారే, రాజేంద్రసింగ్ వంటి వారితో... భూగర్భజలాలు పెంచడానికి, నీటి భద్రతకు ఎన్నో చర్యలు చేపట్టినట్టు ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లో రిజర్వాయర్లు ఉన్నాయని వాటితో పాటు చిన్నచిన్న చెరువులు నింపడం కూడా ముఖ్యమేనని చెప్పారు. రాష్ట్రంలో 19 లక్షల వరకు వ్యవసాయ పంపుసెట్లు ఉన్నాయని, వాటి ద్వారా లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోందని... ఇందుకు భూగర్భ జలాలు పెంచడం తప్పనిసరి అన్నారు.

### గత ఏడాది కన్నా నిండుగా జలాశయాలు

రాష్ట్రంలో మేజర్, మీడియం రిజర్వాయర్ల సామర్థ్యం1,106 టీఎంసీలు ఉంటే ప్రస్తుతం 965 టీఎంసీల నీటిని నింపామని, గతేడాది ఇదే సమయానికి 907 టీఎంసీల మేరకు మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయని ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు.

మరో 13 శాతం మేర రిజర్వాయర్లు నింపాల్సి ఉందని వివరించారు. అలాగే రాయలసీమ వరకు చూస్తే మేజర్ రిజర్వాయర్లు 17 శాతం, మీడియం రిజర్వాయర్లు 22 శాతం నిండాల్సి ఉందన్నారు. ఈ సమీక్షలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పాల్గొన్నారు.

## అమ్మవారి సేవలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

- హెూమ్ మంత్రి అనితతో కలిసి స్వాగతం పలికిన ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మను కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ సోమ వారం ఉదయం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన ద్వారం వద్దకు విచ్చేసిన డీకే శివకుమార్ కుటుంబానికి ఆలయ అధికారులు, వేదపండితులు, రాజకీయ ప్రముఖులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హెూమ్ మంత్రి వంగల పూడి అనితతో కలిసి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆయనను ఆహ్వానించి, ఆలయ ప్రవేశ ద్వారం వరకు తీసుకు వెళ్లారు. ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఆల యంలోకి ప్రవేశించిన శివకుమార్ దంప తులు, కుటుంబ సభ్యులు అమ్మవారిని శ్రద్ధాభక్తులతో దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి శేషవస్త్రాలు, చిత్రపటం, ప్రసాదాలను ఆయనకు అందజేశారు.

ఎంపీ కేశినేని శివనాథ్, హెూమ్ మంత్రి అనితలు డీకే శివకుమార్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్ మాట్లాడు తూ విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం ఎంతో పవిత్రమైనదన్నారు. అమ్మవారిని దర్శించుకోవడం మా కుటుంబానికి ఒక విశేషమైన అనుభూతి. అమ్మవారి ఆశీస్సు లతో రెండు రాష్ట్రాల ప్రజలు సుఖసంతో షాలతో జీవించాలని, సమాజం శాంతి, అభివృద్ధితో ముందుకు సాగాలని కోరుకుంటున్నానని తెలిపారు.

అలాగే ఈ పుణ్యక్షేత్రంలో దసరా ఉత్సవాలు ఎంతో అద్భుతంగా జరుగుతు న్నాయని, దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు, విఐపిలకు ఎలాంటి అసౌకర్యం తలెత్త కుండా ఏపీ ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేసిందని డీకే శివకుమార్ కొనియాడారు.

## నవరాత్రి ఉత్సవాలపై భక్తుల సంతృప్తి

- ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి
- హెూం మంత్రి అనితతో కలిసి క్యూ లైన్లలోని భక్తులతో మాట్లాడిన ఎంపీ
- పాల కేంద్రంలో స్వయంగా పాలు కాచి భక్తులకు అందజేసిన వైనం
- మూల నక్షత్రం సందర్భంగా సాధారణ భక్తులకే ప్రాధాన్యం.

విజయవాడ (చైతన్యరథం): దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్లపై 88 శాతానికి పైగా భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా ఇంద్రకీలాద్రిపై చేసిన ఏర్పాట్లను హెూంమంత్రి వంగలపూడి అనితతో కలిసి ఎంపి కేశినేని శివనాథ్ సోమవారం ఉదయం పరిశీలించారు. క్యూలైన్లో గల భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

భక్తులకు పంపిణీ చేస్తున్న పాల కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ కేశినేని శివనాథ్ స్వయంగా పాలు కాచి భక్తులకు అందజేశారు. ఏర్పాట్లు, దర్శన సమయాలపై సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులకు ఎంపి కేశినేని శివనాథ్, హెూమ్ మంత్రి అనిత ధన్యవాదాలు తెలిపారు. మూల నక్షత్రం రోజున రద్దీని దృష్టిలో ఉంచుకొని సాధారణ భక్తులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో విఐపి పాస్‌లను రద్దు చేసినట్లు ఎంపీ వివరించారు.

శరన్నవరాత్రుల్లో అత్యంత విశేషమైన మూల నక్షత్రం రోజున రద్దీ నియంత్రణకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మీడియా పాయింట్ వద్ద ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా, భక్తులకు సౌకర్యాల పెంపు, క్యూ లైన్లో తాగునీరు, వైద్య సహాయం, పాలు పంపిణీ, వృద్ధులు-మహిళలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు ఎంపీ తెలిపారు.. భవిష్యత్తులో మరింత మెరుగైన సౌకర్యాల కల్పన కోసం భక్తుల సూచనలు సేకరించి వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

శాంతి భద్రతల పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నారని, భక్తుల సహకారంతోనే ఈ ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఇంద్రకీలాద్రిపై భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనం చేసుకోవడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కొనసాగుతాయని, దసరా ఉత్సవాలు మరింత విజయవంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు.



చైతన్యరథం

# ఇంధన రంగాన్ని గాడిన పెట్టాం

- విద్యుత్ భారం తగ్గిస్తున్నాం
- ఎక్స్ లో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఇంధన రంగాన్ని గాడిన పెట్టామని, విద్యుత్ చార్జీలను తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. విద్యుత్ వినియోగదారులకు మేలు జరిగేలా కీలక అడుగు పడింది. దేశ చరిత్రలో తొలి సారి ట్రూడౌన్ తో విద్యుత్ చార్జీల భారం తగ్గిస్తున్నాం. ఈ నిర్ణయంతో నవంబర్ నుంచి రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు తగ్గుతాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. 15 నెలల్లో విద్యుత్ వ్యవస్థల సమర్థ నిర్వహణతో వచ్చిన సత్ఫలితాల కారణంగానే ఈ ఘనత సాధించాం. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ విధానం ద్వారా పీక్ డిమాండ్ ఉన్న సమయాల్లో అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్ల విధానానికి చెక్ పెట్టాం. స్వల్ప కాలిక కొనుగోళ్లలో ఎక్కువ రేటుకు విద్యుత్ కొనుగోలు చేసే అవసరం లేకుండా పవర్ స్వాపింగ్ ఉపయోగపడింది. పీఎం కుసుమ్ స్కీంలో భాగంగా రైతులకు సౌర విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నాం. పీఎం సూర్యఘర్ కింద ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ విద్యుత్ అందుతోంది. ఈ పథకంలో బీసీ వినియోగదారులకు గరిష్ఠంగా రూ. 98 వేలు సబ్సిడీ ఇస్తున్నాం. అంతే కాకుండా 1500 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. ఇలా అనేక చర్యలతో కూటమి ప్రభుత్వం సమర్థ నిర్వహణతో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టింది. దీంతో నేడు ట్రూడౌన్ పేరుతో కరెంటు ఛార్జీలు తగ్గుతున్నాయి. యూనిట్‌కు 13 పైసలు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాం. నవంబర్ నుంచి ట్రూ డౌన్ వర్తిస్తుంది. ఎన్నికల్లో చెప్పినట్లు ట్రూ డౌన్ ద్వారా ప్రజలకు రూ.923 కోట్ల మేర భారం తగ్గిస్తున్నాం. రానున్న రోజుల్లో క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు నెలకొల్పి ప్రజలకు మరింత చౌకగా విద్యుత్ సరఫరా చేస్తాం. విద్యుత్ రంగంలో ఇప్పటికే మార్పు మొదలైంది...ఈ మార్పు భవిష్యత్‌లో మరిన్ని అద్భుత ఫలితాలను సాధిస్తుందని ప్రజలకు వినమ్రంగా తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సహిత విద్యలో ఏపీ ముందుండాలి

## - అడ్వైజరీ కమిటీ దిశానిర్దేశం



అమరావతి (చైతన్యరథం): సహిత విద్య అమలులో ఆంధ్రప్రదేశ్ ముందు ఉండాలని రాష్ట్ర సలహా కమిటీ దిశా నిర్దేశం చేసింది. సమగ్ర శిక్ష ఎస్పీడీ బీ శ్రీనివాసరావు అధ్యక్షతన ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ (సహిత విద్య) బలోపేతానికి ఏర్పాటైన రాష్ట్ర సలహా బృందం ఇటీవల సమావేశమైంది. ఏపీలో ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ స్థితిగతులను సమీక్షించింది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఎస్పీడీ మాట్లాడుతూ.. పాఠశాల స్థాయిలో 747 మంది సహిత విద్య రిసోర్స్ పర్సన్స్ (IERPs) పనిచేస్తున్నారని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధించడంతోపాటు ప్రతి శనివారం దాదాపు 3వేలమంది విద్యార్థులకు ఇంటివద్దే (హెూమ్ బేస్డ్) విద్య అందిస్తున్నామన్నారు. గృహాధారిత విద్యార్థులకు డ్రైరేషన్ (బియ్యం, గుడ్లు, చిక్కీలు) వంటివి అందిస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలో యూడైస్ ప్రకారం అన్ని పాఠశాలలో ప్రస్తుతం 1-12వ తరగతి వరకు 89,435మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉన్నారని, జూన్ 2024 నుండి ఇప్పటి వరకు 16,238 మంది కొత్త విద్యార్థులను నమోదు చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 679 భవిత కేంద్రాల ద్వారా 13,580 మంది పిల్లలకు ఫిజియో థెరపీ, రెమెడియల్ విద్య, కౌన్సెలింగ్ సేవలను అందిస్తున్నామన్నారు.

విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చొరవతో రవాణాభత్యం(ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్) రూ.3,000 నుండి రూ.6,000కి పెరిగిందన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించడానికి అదనంగా రూ.2,000అలవెన్స్ ఇస్తున్నామన్నారు. ఇంటి వద్ద చదివే విద్యార్థులకు రూ.3,000 సహాయం అందజేస్తున్నామని తెలిపారు.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు స్పెషల్ ఒలింపిక్స్ భారత్‌క్రీడల్లో జాతీయ స్థాయి పతకాలు సాధించారని రాష్ట్రస్థాయి సలహా సభ్యులకు వివరించారు. దీంతోపాటు ప్రత్యేక అవసరాల గల విద్యార్థుల బలోపేతానికి సంబంధించి చిన్న వయసు లోనే వైకల్యాన్ని గుర్తించడం, ప్రత్యేక ఉపాధ్యాయులకు శిక్షణ, డిజిటల్ లెర్నింగ్ టూల్స్ వంటి భవిష్యత్తు లక్ష్యాల గురించి చర్చించారు. రాష్ట్ర సలహా బృందం సభ్యులు భవిష్యత్తు కార్యాచరణపై సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సమీక్షలో రాష్ట్ర సలహా సభ్యులైన యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్,ఆదోని ఎమ్మెల్యే డా. పి.వి.పార్థసారధి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.వీరితోపాటు సమగ్ర శిక్ష ఏఎస్పీడీ కె.రవీంద్రనాథ్‌రెడ్డి సహిత విద్యావిభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రానికే గర్వకారణంగా విజయవాడ ఉత్సవ్

- కళలు, సాంస్కృతిక ప్రతిభకు వేదికగా కార్యక్రమాలు
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అభినందనలు




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచేలా విజయవాడ ఉత్సవ్ జరుగుతోందని కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సారధ్యంలో జరుగుతున్న విజయవాడ ఉత్సవ్‌లో భాగంగా సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమాలకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భవానిపురం పున్నమి ఘాట్, గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలను ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి ఆయన ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనడం తనకు గర్వకారణమని తెలిపారు. మైసూరు దసరా ఉత్సవాలు, కలకత్తా దుర్గాపూజ వంటి మహెూత్సవాలను ప్రస్తావిస్తూ, ఇకపై విజయవాడ ఉత్సవాలే దేశ, విదేశాల్లో చర్చనీయాంశమవుతాయన్నారు. నభూతో నభవిష్యత్ స్థాయిలో ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీని అభినందించారు. హెలికాప్టర్ రైడ్ సౌకర్యాన్ని తన శాఖ ద్వారా కల్పించడం ఆనందకరమని చెప్పారు. గతంలో డ్రోన్ షో ద్వారా వరల్డ్ రికార్డు నెలకొల్పిన విజయవాడ ఇప్పుడు కళా ప్రదర్శనల ద్వారా మరో విశేష రికార్డు సాధించబోతోందన్నారు. ఉత్తరాంధ్ర కళలు ప్రత్యేక గుర్తింపు పొందినప్పటికీ, ఈ ఉత్సవాల వేదికపై రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రతిభతో ఆకట్టుకుంటున్నారని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఐక్యతకు నిదర్శనంగా 12 ఏళ్ల తర్వాత ఎక్స్‌పో నిర్వహిస్తున్నారని, ఐదు కోట్ల మంది చంద్రబాబుకు అండగా నిలబడి పనిచేస్తే దేశంలోనే రాష్ట్రం అగ్రస్థానంలో నిలుస్తుందని రామ్మోహన్ నాయుడు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్ని ఉత్సవాలకు విజయవాడ ఉత్సవమే పెద్దన్నగా నిలుస్తుందని, నగరమంతా ఉత్సాహ వాతావరణంలో మునిగిపోయిందని అన్నారు.



### ప్రపంచ రికార్డు నెలకొల్పేలా: ఎంపీ కేశినేని

ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే కేంద్రమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రామ్మోహన్ నాయుడు గౌరవానికి పాత్రులయ్యారన్నారు. విజయవాడ ప్రాంతం కళలు, సంస్కృతికి రాజధాని అని ఈ ఉత్సవాలతో మరోసారి నిరూపితమైందని పేర్కొన్నారు. పేద కళాకారులను ఆహ్వానించి వారి ప్రతిభను గౌరవించడం ఉత్సవాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని, ఆ దిశగా ఈ ఉత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. అక్టోబర్ 2న మూడువేల మంది కళాకారులతో కలిసి ప్రపంచ రికార్డు నెలకొల్పే ప్రయత్నం జరుగుతుందని ఆయన ప్రకటించారు. సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఇందిరా గాంధీ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకూ 2,500-3,000 మంది దసరా వేషధారణలో కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు హాజరుకానున్నారని పేర్కొన్నారు.

అమ్మవారికి ప్రత్యేకమైన మూలా నక్షత్రం రోజున ఈ వేడుకలో రామ్మోహన్ నాయుడు పాల్గొనడం మరింత ఆనందాన్నిచ్చిందని ఎంపీ అన్నారు. అన్ని కుల మతాల సమైక్యతకు విజయవాడ ఒక ప్రతీక అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పున్నమి ఘాట్, గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాల సహా ఐదు ప్రదేశాల్లో ఉత్సవం జరుగుతోందని చెప్పారు. పేద కళాకారులను ఆహ్వానించి, వారి కళలను ప్రదర్శింపజేయడమే కాకుండా వారిని సత్కరించడం విజయవాడ అతిథ్యానికి నిదర్శనమని అన్నారు. తోలుబొమ్మలాట, జానపద నృత్యం, గరగలు, వీరనాట్యం వంటి సుమారు 250 కార్యక్రమాలు నిర్వహించి కళాకారులను గౌరవిస్తున్నామని వివరించారు. విజయవాడ ఉత్సవ్ విజయవంతం కావడానికి ముఖ్య కారణం సీఎం చంద్రబాబు నాయుడేనని ఎంపీ తెలిపారు. అమరావతి రాజధానికి విజయవాడ ఉత్సవ్ ఒక మణిహారం కావాలని ఆయన కోరడంతో భారీ స్థాయిలో నిర్వహణకు నాంది పలికినట్లు చెప్పారు. అలాగే మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు కొన్ని మార్పులు చేసి ఉత్సవాన్ని ప్రారంభించామని వివరించారు. అమ్మవారి భక్తులు మాత్రమే కాదు, నగర ప్రజలంతా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారని అన్నారు.

ఉత్సవ్ ప్రారంభ రోజున మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులు అందించగా, రెండో రోజు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, మూడో రోజు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ విచ్చేశారు. అలాగే కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరుకావడానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక పాత్ర పోషించారని ఎంపీ శివనాథ్ తెలిపారు. పేద కళాకారులను ఆదుకోవాలి, వారి కళలను ప్రోత్సహించాలి అన్న ఉద్దేశంతోనే విజయవాడ ఉత్సవ్ కొనసాగుతోందని ఆయన స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, తదితరులు హాజరయ్యారు.

# ఏపీలో పెట్టుబడులు పెట్టండి

- దక్షిణకొరియా కంపెనీలతో మంత్రుల భేటీ
- రెండోరోజూ సియోల్‌లో కొనసాగిన పర్యటన
- విశాఖ సీఐఐ సదస్సుకు రావాలని ఆహ్వానం





అమరావతి/సియోల్: దక్షిణకొరియా పర్యటనలో ఉన్న మం త్రులు నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు దక్షిణకొరియా పెట్టుబడిదా రులను ఆహ్వానించారు. రాష్ట్రానికి పెట్టుబడుల సాధన,సుస్థిర నగరాల నిర్మాణం అధ్యయం కోసం ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెం ట్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో కలిసి మంత్రులు ఆ దేశ రాజధాని సియోల్‌లో పర్యటిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో వరుస సమావేశాలు, బిజినెస్ రోడ్ షోలతో బిజీగా గడిపారు..అక్కడి పలు అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో పెట్టుబడులకు కల్పిస్తున్న అవకాశాలను దక్షిణ కొరియా పెట్టుబడిదారులకు వివరించారు. నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగే పెట్టుబడుల సదస్సుకు దక్షిణ కొరియా పెట్టుబడిదారులను ఆహ్వానించారు. రెండో రోజు ఉదయం సియోల్‌లో ఇండియన్ ఎంబసీ అధికారులతో మంత్రులు, అధికారులు సమావేశమ య్యారు. ఇండియన్ ఎంబసీ డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ నిషన్‌కాంత్ సింగ్, ఈవోఐ ఫస్ట్ సెక్రటరీ సంజనా ఆర్యతో సమావేశమై ఏపీ అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. సింగిల్ విండో విధానం ద్వారా ఏపీలో పెట్టు బడిదారులకు కల్పిస్తున్న విధానాలను వివరించారు.

**ఎల్జీ కెమ్ ప్రతినిధులతో భేటీ**

ఆ తర్వాత దక్షిణకొరియాలో అతి పెద్ద ఫార్మా కంపెనీగా, ప్రపంచంలో 9వ అతిపెద్ద కెమికల్ కంపెనీగా ఉన్న ఎల్‌జీ కెమ్(ఎల్జీ కెమికల్స్) హెడ్ క్వార్టర్స్‌లో ఆ కంపెనీ చైర్మన్ షిన్, ఇతర డైరెక్టర్లతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాలను ఎల్జి ప్రతినిధులకు వివరించారు. సీఎం చంద్ర బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్టుబడిదారులకు ఇస్తున్న అవకా శాలను వివరించారు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా.. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఎల్జీ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆ తర్వాత ఎల్ఎస్ గ్రూప్ ప్రతినిధు తో మంత్రులు భేటీ అయ్యారు. దక్షిణకొరియాలో ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ సెక్టార్, కేబుల్స్ తయారీ రంగంలో అతి పెద్ద కంపెనీగా ఉన్న ఎల్ఎస్ గ్రూప్ ప్రతినిధులను ఏపీకి ఆహ్వానించారు. మధ్యా హ్నం సియోల్‌లో షూల్స్ కంపెనీ చైర్మన్ చెవోంగ్ లీతో మంత్రులు సమావేశమయ్యారు. మెడికల్, స్మార్ట్ షూ ఉత్పత్తిలో ప్రపంచంలో అగ్రగామి సంస్థగా ఉన్న కంపెనీ ప్రతినిధులను నవంబర్ 14,15 తేదీల్లో విశాఖ వేదికగా నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించారు. మెడికల్ చిప్‌లతో కూడిన షూ సోల్, వాకింగ్ చేయడం ద్వారా విద్యుత్తు ఉత్పత్తి చేసే షూ, డయాబెటీస్, ఆర్థరైటిస్ రోగులకు ఉపశమనం కలిగించే పలు రకాల ఉత్పత్తులు తయారు చేయడం లో విశేష అనుభవం ఉన్న షూల్స్ సంస్థ ఏపీలో ఏర్పాటుపై చర్చించారు. ఆ తర్వాత ప్రపంచంలోని అతిపెద్ద డీఆర్ ఏఎం చిప్‌లు, ఎన్ఏఎన్‌డీ ఫ్లాష్ మెమరీ చిప్‌ల సరఫరాదారుల్లో ఒకటైన ఎస్‌కే హైనిక్స్ సెమికండక్టర్ కంపెనీ ప్రతినిధులతో మంత్రులు భేటీ అయ్యారు. రాత్రి దక్షిణకొరియాలో ఉన్న ప్రఖ్యాత టూరిస్ట్ ప్లేస్‌లలో ఒకటిగా ఉన్న ఎన్ టవర్‌ను మంత్రులు సంద ర్శించా రు. 1971లో నిర్మించిన దక్షిణకొరియా మొదటి రేడియో అండ్ టీవీ టవర్‌ను పర్యాటక ప్రాంతంగా మార్చారు. సముద్ర మట్టం నుంచి 1500 అడుగుల ఎత్తులో సియోల్‌కు ల్యాండ్ మార్క్‌గా నిలిచిన టవర్ నిర్మాణం, టూరిస్టులను ఆకట్టుకోవడానికి చేసిన ఏర్పాట్లను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- మంత్రి నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): మహిళా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, దేశం బాగుంటాయని పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మెగా వైద్య, రక్తదాన శిబిరాలను సోమవారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు 'స్వస్థ నారీ సశక్త్ పరివార్' కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తోందన్నారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలకు వీలుంటుందని చెప్పారు. మహిళా సంక్షేమం కోసం ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని పేర్కొన్నారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు.

# మత్స్యకారులతో రాజకీయాలు వద్దు

**- హోంమంత్రి అనిత**



అనకాపల్లి (చైతన్యరథం): అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఏర్పాటు చేయబోయే బల్క్ డ్రగ్ పార్కు అంశంపై నిరసనకారులతో చర్చించినట్లు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మత్స్యకా రులను బయట వ్యక్తులు కూడా రెచ్చగొడుతున్నారని ఆక్షేపించారు. రాజయ్యపేట వాసులు, అన్ని పార్టీల నాయకులతో అఖిలపక్ష కమిటీ వేస్తామని, అఖిలపక్షాన్ని డిప్యూటీ సీఎం వద్దకు తీసుకెళ్తానని చెప్పారు. స్థానికుల వినతితో బల్క్ డ్రగ్ పార్క్ పనులు ఆపాలని ఆదేశించా.. మత్స్యకారులతో రాజకీయాలు చేయవద్దన్నారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటును అందరూ స్వాగతించారు. అలాగే రాజయ్యపేట ప్రజల సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని అనిత తెలిపారు.

## ఉపరితల ఆవర్తనంతో

# కోస్తా, ఉత్తరాంధ్రకు వర్షాలు

- కృష్ణా, గోదావరి ప్రజలు జాగ్రత్తలు పాటించాలి
- విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్



అమరావతి(చైతన్యరథం): ఉత్తరాంధ్ర, దాని పరిసర ప్రాంతాల లో సముద్ర మట్టానికి సగటున 1.5 – 5.8 కి.మీ మధ్య ఉపరి తల ఆవర్తనం విస్తరించి ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో అల్లూ రి, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కృష్ణా, గోదావరి నదులకు వరద ప్రవా హం కొనసాగుతుందని తెలిపారు. సోమవారం సాయంత్రం 6 గంటల నాటికి ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 6.61, 960 క్యూసెక్కులు ఉందని, రెండవ ప్రమాద హెచ్చరిక కొనసా గుతుందని తెలిపారు. గరిష్ఠంగా ప్రకాశం బ్యారేజీ వద్ద 7 లక్షల క్యూసెక్కుల వరకు వరద చేరే అవకాశం ఉందన్నారు. గోదావరి నది భద్రాచలం వద్ద 45.70 అడుగుల నీటిమట్టం ఉందన్నారు. ధవళేశ్వరం కాటన్ బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో 9.71,784 లక్షల క్యూసెక్కులు ఉందని, రాత్రికి మొదటి హెచ్చరిక చేరుతుందని వెల్లడించారు. ఎల్లుండికి దాదాపు 12 నుంచి 12.5 లక్షల క్యూసె క్కుల వరకు వరద చేరే అవకాశం ఉందని పేర్కొన్నారు. సహాయక చర్యల కోసం 2 ఎన్‌డీఆర్ఎఫ్, 4 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు కృష్ణా, గుంటూరు, బాపట్ల, కోనసీమ, అల్లూరి సీతారామరాజు, కర్నూలు జిల్లాల్లో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

**వరదల సమయంలో జాగ్రత్తలు**

కృష్ణా, గోదావరి నదీ పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదు. కృష్ణా, గోదావరి వరద ప్రవాహం నేప థ్యంలో వరద సమయంలో కింది జాగ్రత్తలు పాటించాలి. విద్యుత్ స్తంభాలు, పడిపోయిన విద్యుత్ లైన్లకు దూరంగా ఉండాలి. ఓపెన్ డ్రెయిన్స్ లేదా మ్యాన్‌హోల్స్‌ను గుర్తించి ఆ ప్రదేశంలో కనిపించే విధంగా చిహ్నాలు, ఎర్ర జెండాలు లేదా బారికేడ్లు ఉంచాలి. వేడిచేసిన / క్లోరినేటెడ్ నీరు తాగాలి. పరిసరా లను శుభ్రంగా ఉంచడానికి క్రిమిసంహారక మందులను వాడాలని సూచించారు.

**వరదల తరువాత..**

పిల్లలను వరద నీటి సమీపంలోకి ఆడటానికి పంపకండి. దెబ్బతిన్న విద్యుత్ వస్తువులను ఉపయోగించరాదు. అధికారులు సూచించిన వెంటనే కరెంట్‌కు సంబంధించిన ప్రధాన స్విచ్‌లను, ఎలక్ట్రిక్ ఉపకరణాలను ఆపివేయాలి. తడిగా ఉంటే విద్యుత్ పరికరాలను తాకవద్దు. విరిగిన విద్యుత్ స్తంభాలు, తీగలు, పదునైన వస్తువులు, శిథిలాలను నిశితంగా పరిశీలించండి. వరద నీటిలో కలిసిన ఆహారాన్ని తినవద్దు. మలేరియా వంటి వ్యాధులను నివారించడానికి దోమతెరలను వాడండి.

చైతన్యరథం

# పండుగ వేళ విద్యార్థులకు కానుక

- పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు
- గత ప్రభుత్వ బకాయిలు మొత్తం చెల్లింపు
- సర్టిఫికెట్ల పంపిణీతో ఇబ్బందుల తొలగింపు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



మంగళగిరి (చైతన్యరథం): పండుగ సందర్భంగా విద్యార్థులకు కూటమి ప్రభుత్వం ఒక గొప్ప కానుక ఇచ్చిందని ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడా రు. పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, జగన్‌రెడ్డి వదిలిపోయిన బకాయిల్లో ఇప్పటివరకు చెల్లిం చిన రూ.400 కోట్లతో కలిపి మొత్తం రూ.1,788 కోట్లను తీర్చా మని చెప్పారు. ఆర్థిక సమస్యల వల్ల ఏ విద్యార్థి చదువు ఆగిపో కుండా కూటమి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోందని వివరిం చారు. పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం అమలు చేసి తల్లి దండ్రులపై భారాన్ని తగ్గించడమే కాకుండా, పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా నిలిచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు దక్కుతుందని తెలిపారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు రాక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గుర్తించి చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే 10 లక్షల మందికి పైగా విద్యార్థుల సర్టిఫికెట్లు విడుదల అయ్యేలా చర్యలు తీసుకు న్నామని, కాలేజీలు విద్యార్థులను ఫీజుల కోసం ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. జగన్‌రెడ్డి పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.2,832 కోట్లు, వసతి దీవెన కింద రూ.989 కోట్లు, పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ కింద రూ.450 కోట్లు బకాయిలు పెట్టారని దుయ్యబట్టా రు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడినా, జగన్ పట్టించుకోలేదని విమర్శించారు. 2014-19లో టీడీపీ ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు రూ.10,136 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఖర్చు పెట్టిందని గుర్తు చేశారు. కానీ జగన్ మాత్రం ప్రజాధనాన్ని రంగుల పిచ్చి కోసం వృథా చేశారని, పేరు ఊరులేని కంపెనీలకు ట్యాబ్‌ల పేరుతో నిధులు మళ్లించారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు ఉపయోగపడాల్సిన విద్యా కానుక నిధులను కూడా తాడేపల్లి ప్యాలెస్ పనులకే వాడుకున్నారని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని చెప్పినా నిజం బయట పడిపోతుందనే భయంతో వైసీపీ పారిపోయిందని విమ ర్శించారు. కూటమి ప్రభుత్వం మాత్రం ఏ అంశంపైనైనా సమాధా నం చెప్పడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో నారా లోకేష్ నాయకత్వంలో విద్యాశాఖ విప్లవాత్మక సంస్కరణలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి పారదర్శకంగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లు నిర్వహించామని, పాఠశాలల్లో మౌలిక వసతులు అభివృద్ధి చేశామని, రాజకీయాలకు అతీతంగా విద్యార్థు లకు కిట్స్ అందించామని, డొక్కా సీతమ్మ భోజనం" పథకం ద్వారా విద్యార్థులకు సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తు న్నామని, తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డకు మేలు చేస్తున్నామని, ఉపాధ్యాయ బదిలీలు అవకతవకలు లేకుండా నిర్వ హించామని, పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించి కూటమి తొలి సంతకాన్ని నిలబెట్టామని తెలిపారు. చంద్రబాబు నాయక త్వంలో రాష్ట్ర చరిత్రలో 1.96 లక్షల ఉపాధ్యాయ భర్తీలు జరిగా యని గుర్తు చేశారు. జగన్‌రెడ్డి పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లు, స్టడీ సర్కిల్స్, విదేశీ విద్య వంటి పథకాలు నాశనమయ్యాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మళ్లీ విదేశీ విద్య పథకాన్ని గాడిలో పెట్టేందుకు బ్యాంకులతో చర్చలు జరుపుతోందని చెప్పా రు. అంతర్జాతీయ కంపెనీలైన క్వాంటం వ్యాలీ, గూగుల్ వంటి సంస్థలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని, ఇప్పటివరకు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని, రాష్ట్రాన్ని బెస్ట్ నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.

# బీసీల అభివృద్ధిని ఓర్వలేకపోతున్నారు

- వైసీపీ నేతల అరాచకాలు ఇంకా ఆగలేదు
- చంద్రయ్య కుటుంబానికి ఉద్యోగం ఇస్తుంటే అడ్డుకుంటారా?
- జగన్‌రెడ్డి, పిన్నెల్లి ఆదేశాలతోనే చేస్తున్నారా?
- బొత్స సత్యనారాయణ సమాధానం చెప్పాలి
- లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు



అమరావతి (చైతన్యరథం): బీసీల అభివృద్ధిని చూసి ఓర్వలేని వైసీపీ నాయకులు వాటిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఏపీ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్య రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి అండ్ కో అధికారం కోల్పోయి సుమారు 15 నెలలు అయినా గతంలో చేసిన అరాచక చర్యలను సమర్థిస్తూ, తమ ప్రవర్తనలో ఎలాంటి మార్పు తెచ్చుకోకుండా కొనసాగుతున్నారని విమర్శించారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు బీసీ, ఎస్సీ, బడుగులపై దాడులు, హత్యలతో వారి జీవనాధారాన్ని ధ్వంసం చేసే చర్యలు చేపట్టారని, ఇప్పటికీ వారిలో మానవత్వం లేని ప్రవర్తన కనిపిస్తోందని ఆరోపించా రు. ఇలాంటి చర్యలు వారు మనుషులేనా అనే సందేహాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న బొత్స సత్యనారాయణ గతంలో చంద్రయ్య అనే వ్యక్తిని దారు ణంగా రోడ్డుపై గొంతు కోసి హత్య చేసిన కేసులో బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలన్న నిర్ణయాన్ని అడ్డుకున్నారని విమర్శించారు. దీని వెనుక జగన్‌రెడ్డి, పిన్నెల్లి సోదరుల ఆదేశాలు ఉన్నాయని..ఈ విషయంపై బొత్స సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే జగన్, పిన్నెల్లి సోదరుల ఆదేశాలతోనే ఈ చర్యలు జరుగుతున్నాయని చెప్పాలని సవాల్ విసిరారు.

**సుందరరామిరెడ్డి కుటుంబానికి ఉద్యోగం ఇస్తే అడ్డుకోలేదే?**

పిన్నెల్లి సోదరులు, ముఖ్యంగా పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, వారి బాబాయి సుందరరామిరెడ్డి గతంలో దళితుల భూములు, బీసీల ఆస్తులను కబ్జా చేయడం, మైనింగ్, మద్యం వ్యాపారం వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొన్నారని ఆరోపించారు. 1994లో సుందరరామిరెడ్డి ముస్లిం కుటుంబాలపై దాడులు, ఆడవాళ్ల జీవితాలతో ఆటలాడిన ఘటనలను ప్రస్తావిస్తూ అలాంటి అరాచకాలను అడ్డుకునేందుకు నక్సలైట్లు సుందరరామిరెడ్డిని హత్య చేశారని తెలిపారు. అయితే సుంద రరామిరెడ్డి కుమా రుడు కృష్ణారెడ్డికి అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఉద్యోగం ఇచ్చినప్పుడు వైసీపీ వ్యతిరేకించలేదని, కానీ బీసీ కుటుంబానికి ఉద్యోగం ఇవ్వడాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం కాదా అని ప్రశ్నించారు.

**టీడీపీతో బీసీలకు న్యాయం**

తెలుగుదేశం పార్టీ బీసీలకు న్యాయం చేయడానికి, వారి జీవనాధార అవకాశాలను పెంచడానికి అనేక చర్యలు చేపట్టిం దని తెలిపారు. మద్యం షాపుల కేటాయింపులో కల్లుగీత కార్మి కులకు కొంత శాతం కేటాయించడం, మంత్రి పదవుల్లో బీసీలకు సముచిత స్థానం ఇవ్వడం, జగన్ తొలగించిన బీసీ పథకాలను పునరుద్ధరించడం వంటి చర్యలను ఆయన ప్రస్తావించారు. జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారి రాకతో ఆ ప్రాంతంలో ప్రజాస్వామ్య వాతావరణం నెలకొందని, ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన చెప్పారు. పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి జైలులో ఉండటంతో ప్రజలు పండగలు చేసుకుంటున్నారని, ఒక నరకాసురుడిని ఓడించినట్లు భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ గతంలో అసెంబ్లీ, శాసన మండలిలో బలం ఉన్నప్పుడు విచ్చలవిడిగా బూతులు మాట్లాడడం, వ్యక్తిగత దూషణలు, దారుణ ప్రవర్తనలో పాల్గొన్నారని, కానీ ప్రజలు వారిని 11 సీట్లకు పరిమితం చేసి బుద్ధి చెప్పారని ఆయన అన్నారు. ఇప్పటికీ శాసన మండలిలో కొంత బలం ఉందని వైసీపీ నాయకులు అహంకారంతో వ్యవహరిస్తున్నారని, చంద్రబాబు నాయుడును కుప్పం ఎమ్మెల్యేగా పిలిచి అవమా నించేలా మాట్లాడటం సభా సంప్రదాయాలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. చంద్రయ్య కుమారుడి జీవనాధారాన్ని అడ్డుకోవడం నీచమైన, సిగ్గుచేటు చర్య అని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బీసీల అభివృద్ధిని, చంద్రయ్య కుటుంబాన్ని ఆదుకునే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గదని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో పచ్చదనం పెంపునకు కృషి

- అందుకు ప్రజా భాగస్వామ్యం అవసరం
- ఏపీజీబీసీ చైర్‌పర్సన్ సుగుణమ్మ
- రీసైక్లింగ్‌తో స్వర్ణాంధ్ర పార్కులు: పట్టాభి



విజయవాడ (చైతన్యరథం): ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రంలో పచ్చద నం పెంపొందించేందుకు కృషి చేయనున్నట్లు గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ తెలిపారు. ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ నూతన డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని మురళీ ఫార్చ్యూ న్ హోటల్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సుగుణ మ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణంలో సంభవిస్తున్న అకాల మార్పులను సరిచేయాలంటే రాష్ట్రంలో పచ్చదనం పెంపొందించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉంద న్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొ రేషన్‌లు రెండూ కవలల పిల్లలుగా రాష్ట్రంలో పచ్చదనాన్ని పెం పొందిం చేందుకు కృషి చేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని హరితాం ధ్రప్రదేశ్ మార్చేందుకు డైరెక్టర్లందరూ రాష్ట్రంలో పచ్చదనం పెంచేందుకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పచ్చదనం పెంపుతోనే వాతావరణంలో సంభవించే క్లౌడ్ బరస్ట్ వంటి అసాధారణ మార్పులను అరికట్టవచ్చున్నారు. రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలలో ఉన్న ఖాళీ భూముల్లో ఉద్యానవనాలు ఏర్పాటుకు ప్రణాళిక కోసం ఈ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు.

**రీసైక్లింగ్ పార్కులు తీసుకొస్తున్నాం**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చెత్త తొలగించిన ప్రాంతం లో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ పచ్చదనాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ రాష్ట్రంలో 85 లక్షల టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిందని, ఒకవైపు ఆ చెత్తను తొలగిస్తూ నే మరో వైపు రోజువారీ వచ్చే చెత్తను తొలగించాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఏర్పడిందన్నారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీ తీసుకొస్తున్నామని..దీని ద్వారా రీసైక్లింగ్ పార్కులు తీసుకొస్తు న్నామన్నారు. స్వర్ణాంధ్ర పార్కులు అనే నమూనా రాష్ట్రమంతటా అమలు చేయడానికి ప్రతిపాదించిన ఒక దార్శనిక నమూనా ప్రాజె క్ట్ అని వివరించారు. ఈ పార్కులు వ్యర్థాలను తగ్గించడం, పున రుత్పాదక శక్తి జీవ వైవిధ్య పరిరక్షణ, ప్రజా భాగస్వామ్యం అనే లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయని చెప్పారు. స్థిరమైన పట్టణ అభివృద్ధికి ఆదర్శప్రాయమైన ప్రదేశాలుగా ఇవి మారుతాయ న్నారు. ఆరోగ్యాంధ్ర సాధించాలంటే స్వచ్ఛతలో మనందరం సమష్టిగా ముందుకు వెళ్లాలని తెలిపారు. గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్స్ అందరూ సమష్టిగా పచ్చదనంపై అవగాహనకు క్షేత్రస్థాయి పర్యటనతో పాటు ఇతర రాష్ట్రాల్లో పరిస్థితులను తెలు సుకోవాలన్నారు. అనంతరం డైరెక్టర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీసీ ఎండీ శ్రీనివాసులు, జనరల్ మేనేజర్ యా.సుధ పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీకి రూ.2,745 కోట్లు



- కొత్తగా 10,578 వితంతులకు మంజూరు
- అదనంగా మరో రూ.4.23 కోట్లు కేటాయింపు
- ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి (చైతన్యరథం): ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రతి ష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అక్టోబర్ 1న 63,50,765 మంది లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేసేందుకు రూ.2,745.05 కోట్లు గ్రామ, వార్డు సచివాలయాలకు విడుదల చేసిందని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవా సాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా మంజూరైన 10,578 మంది స్పౌజ్ పెన్షన్ లబ్ధిదారులకు అక్టోబర్ 1న పెన్షన్ పంపిణీ చేయడానికి రూ.4.23 కోట్లు కూడా విడుదలచేశామని మంత్రి చెప్పారు. బుధవారం జరిగే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో ముఖ్యమంత్రి సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మొదటిసారిగా విజయ నగరం జిల్లాలో తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజపతినగరం నియోజకవర్గంలో పేదల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి పాల్గొనడం ఆనందించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ప్రారంభమైన తర్వాత పెన్షన్ల ద్వారా 45 వేల కోట్లు లబ్ధిదారులకు అందించామని తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి పింఛన్ల కోసం రూ.32,143 కోట్లు బడ్జెట్ కేటాయించగా ఇందులో ఏప్రిల్ నుంచి అక్టోబర్ 2025 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపి ణీకి రూ.19,111.85 కోట్లు విడుదలయ్యాయని తెలిపారు. దేశంలో మరే రాష్ట్ర ప్రభుత్వం కూడా పెన్షన్ కోసం ఏడాదిలో రూ.10,000 కోట్లకు మించి కేటాయించడం లేదని తెలిపారు. పెన్షన్ పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండేలా, లబ్ధిదారుల ఇంటి వద్దే పెన్షన్ అందించడంతో పాటు వారి జియో-కోఆర్డినేట్స్‌ను కూడా నమోదు చేస్తున్నామని చెప్పారు. దేశంలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం అత్యధిక మొత్తాన్ని ఖర్చు చేస్తున్నది ఏపీ అని వివరించారు.

## విద్యుత్ ఛార్జీల తగ్గింపుతో తాడేపల్లికి షాక్

- ట్రూ అప్ కాదు..ట్రూ డౌన్ మొదలైంది
- చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి



మంగళగిరి (చైతన్యరథం): విద్యుత్ ఛార్జీల తగ్గింపుతో తాడేప ల్లికి షాక్ గురైందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని తెలు గుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమా వేశం నిర్వహించారు. గత పాలకులు విద్యుత్ వ్యవస్థను పూర్తిగా దెబ్బతీశారు. పీపీఏలను రద్దు చేసి తమ కమీషన్ల కోసం అనేక అక్రమాలు చేశారు. హిందూజా వంటి సంస్థలకు ప్రయోజనం కలిగించేలా ఒప్పందాలు కుదుర్చారు. ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు, ఇతర పరికరాలపై అధిక ధరలు విధించడంతో విద్యుత్ రంగం తీవ్ర సంక్షోభానికి గురైంది. ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో విద్యుత్ రంగాన్ని తిరిగి పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీ లో ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ ఛార్జీలను పెంచకుండా, వీలైనంత వరకు తగ్గిస్తామని చెప్పారు. ఆ మాటకు కట్టుబడి యూనిట్‌కు 13 పైసల మేర విద్యుత్ ఛార్జీ తగ్గింపును నవంబర్ 1 నుంచి అమలు చేస్తున్నాం. ఇప్పటివరకు ప్రజలు ట్రూ అప్ అనే పదం విన్నారు. ఈ రోజు మేము కొత్తగా ట్రూ డౌన్ అనే పదాన్ని పరిచయం చేస్తున్నాం. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణ యాలు, నాసిరకం బొగ్గు సరఫరా, అధిక రేట్లతో విద్యుత్ కొనుగోలు చేయడం వంటి చర్యల వల్ల రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ భారీ ఆర్థిక నష్టాలను చవిచూసింది. హిందూజాకు రూ.1400 కోట్ల రూపాయల లబ్ధి చేకూర్చిన విషయం, అధిక వడ్డీ రేట్లతో విద్యుత్ కొనుగోలు చేసి రూ.10,892 కోట్ల నష్టం కలిగించడం ప్రజలు మరచిపోలేదు. అమెరికా కోర్టులో లంచాల కేసులు కూడా ఎదుర్కొన్న గత పాలకుల తీరే ఈరోజు సంక్షోభానికి మూలం. ప్రస్తుత ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు సబ్సిడీలతో పాటు, బార్బర్ సెలూన్లు, చేనేత వర్కింగ్ షెడ్లు, ఆక్వా రైతులకు సబ్సి డీతో విద్యుత్ అందిస్తున్నాం. ఆక్వా రంగానికి యూనిట్‌ను కేవలం రూ.1.50 పైసలకే అందిస్తున్నాం. షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లు 17 శాతం నుంచి 6.8 శాతానికి తగ్గించాం. ప్రజల కు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని వివరించారు. కౌన్సిల్ సమావేశంలో ఈ తగ్గింపు ప్రకటన చేయాలనుకున్నా, ప్రతిపక్షం కాఫీ, టీ గోలలతో అవరోధం సృష్టించిందని విమర్శించారు. "ప్రజా సమస్యల కంటే కాఫీ, టీ పట్ల ప్రతిపక్షం ఎక్కువ శ్రద్ధ చూపింది. అయి నప్పటికీ మేము ఇచ్చిన హామీ ప్రకారం ఈ చార్జీ తగ్గింపును అమలు చేస్తాం. భవిష్యత్తులో ఇంకా తగ్గింపులకు కూడా మా ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

## గన్నవరం విమానాశ్రయంలో ఉడాన్ యాత్రీ కేఫ్

- ప్రారంభించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



విజయవాడ (చైతన్యరథం): గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో ఉడాన్ యాత్రీ కేఫ్‌ను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం ప్రారంభించారు. తొలిసారి ఉడాన్ యాత్రీ కేఫ్‌ను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనుహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రీ కేఫ్‌ను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆహారం, బేవరేజెస్‌ను రూ. 10 నుండే అందుబాటులో ఉంచడం ద్వారా ప్రయాణికులకు అదనపు సౌకర్యాన్ని చేరువ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కేఫ్‌లో కాఫీని ఆయనే స్వయంగా ప్రయాణికులకు అందజేశారు. విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు సంతోషంగా ఉందని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకూ ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అక్రమాలపై ఫిర్యాదు



- అంగన్‌వాడీ కార్యకర్తనైన తనను తొలగించారు
- దొంగ ఓట్లు చేర్చలేదనే అక్కసుతోనే..
- ప్రజావినతుల్లో బాధితురాలి ఆవేదన

మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమ వారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ వజ్జ బాబురావు అర్జీలు స్వీకరించారు. పల్నాడు జిల్లా మాచర్లకు చెందిన దొండ పాటి మేరి షకీలా సమస్యను వివరిస్తూ మాచర్ల పట్టణంలో 2008 నుంచి అంగన్వాడీ కార్యకర్తగా విధులు నిర్వర్తిస్తున్న తాను బూత్ లెవల్ అధికారిగా కూడా సేవలందించాను. అయితే గత వైసీపీ ప్రభుత్వ కాలంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైసీపీ ప్రతినిధులు తమపై రాజకీయ ఒత్తిడి తెచ్చి టీడీపీ అను కూలుర ఓట్లను తొలగించి ఇతర ప్రాంతాల వారిని చేర్చాలని ఒత్తిడి చేశారు. తాను తిరస్కరించడంతో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు తమపై తప్పుడు ఆరోపణలు మోపి పాత తేదీలతో ఒకే రోజున రెండు మెమోలు జారీ చేశా రు. రాతపూర్వకంగా సమాధానం ఇచ్చినా పరిగణలోకి తీసుకో కుండా మూడో మెమో కూడా జారీ చేశారు. చివరికి విధుల నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టును ఆశ్ర యించగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయినా తమను విధుల్లోకి తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరింది.

**భూమి ఆక్రమణకు యత్నం**

గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన కేదారి వరదమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త కేదారి చలమయ్య బాపట్ల విజ్ఞాన్ కళాశాలలో ఉద్యోగం చేస్తుండగా కాలేజీలో పనిచేస్తున్న వారితో కలసి బాపట్ల శివారులోని నందిరాజు తోటలో 10 సెంట్ల భూమిని తమపేరు మీద కొనుగోలు చేశా రు. తన భర్త రిటైర్డ్ అనంతరం మరణించగా ఆ భూమిని అమ్మి పెట్టమని కోరగా స్థలానికి సంబంధించిన పత్రాలు తీసుకున్నారు. ఇప్పుడు ఆ పత్రాలు తీసుకున్న వ్యక్తి గునుకుల శ్రీహరి, జనగాల రమేష్ అనే వారితో కుమ్మక్కై 2005లో వారి దగ్గర రూ.59 వేలు తీసుకున్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించి మిగతా రూ.1000 ఇస్తాను రిజిస్ట్రేషన్ చేయమని బెదిరిస్తున్నాడని తెలి పింది. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూమిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలి**

పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం మద్దిరాల గ్రామా నికి చెందిన చంద్ర పూర్ణచంద్రరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని పోతవరం తాలుకా సర్వే నెం. 55/ఏలో 2 1/2 సెంట్లు భూమి ఉంది. తమ తమ్ముడి కొడుకు చంద్ర జనార్ధన్ పేరుతో ఆన్‌లైన్‌లో ఎక్కించుకున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమిని తమ పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.

**కొడుకు, కూతురు వేధిస్తున్నారు**

గుంటూరుకు చెందిన శివమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన భర్త 14 ఏళ్ల క్రితం మరణించారు. తనకు కొడుకు, కూతురు ఉన్నారు. కొడుకు అత్త వారింటి దగ్గర స్థిరపడ్డాడు. కూతురు ప్రేమ వివాహం చేసుకుంది. ఇద్దరూ కలిసి ఇంటిని కొట్టేసేందుకు తనను బెదిరించి సంతకం పెట్టాలని ప్రతిరోజూ కొడుతున్నారు. తిండిపెట్టకుండా బలవంతంగా ఇంటి నుంచి బయటకు పంపుతున్నారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**తమ భూమిని ఇప్పించాలి**

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్‌కు చెందిన బండి సుధారాణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ తండ్రికి ఇద్దరం సంతానం. రెండో సంతానం అయిన తనకు తమ తండ్రి 4 సెంట్ల భూమి తమ పేరుపై 2011లో వీలునామా రాశారు. దానిని 5-09-2023న తమ కుమారుడి బండి భానుప్రకాష్ పేరుపై రిజిస్ట్రేషన్ చేశాం. తర్వాత తమ అన్నయ్య 11-01-2024న మరలా తమ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి తమకు చెందేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

## జీఎస్టీ సంస్కరణలను వివరించిన ప్రభుత్వ విప్



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం జియ్యమ్మవలస మండలం దంగభద్ర గ్రామంలో సోమవారం నాడు ప్రజలకు, వ్యాపారస్తులకు జీఎస్టీ సంస్కరణలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి వివరించారు. సమాజంలో అన్ని రంగాల వారికి జీఎస్టీ సంస్కరణల వలన ఉపయోగకరంగా ఉందని వివరించారు. జీఎస్టీ సంస్కరణలతో వ్యాపార సమూహాలకు అందే ప్రోత్సాహంతో అమ్మకాలు పెరిగి వ్యాపార అభివృద్ధి జరుగుతుందని అన్నారు. జీఎస్టీకి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు, వ్యాపారస్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంకాడ రామకృష్ణ, దత్తి లక్ష్మణరావు, పువ్వల లావణ్య, జోగి భుజంగరావు, దాసరి రామారావు, మరడన తవిటినాయుడు, సుమన్, నారాయణ స్వామి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం : కిడారి



కాశీపట్నం (చైతన్యరథం): అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీలో మండల అధ్యక్షుడు బుజ్జి బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి కిరాణా దుకాణాల్లో ప్రజలను కలుస్తూ నూతన జీఎస్టీ సంస్కరణ విధానం కోసం వివరించారు. ఏ ఏ సరుకులపై ప్రజలకు ఎంత లబ్ది చేకూరుతుందనే విషయం గురించి వివరించారు. ప్రతీ కుటుంబానికి రూ.15,000 వరకు లాభం కలుగుతుందని వ్యవసాయ యంత్రాంగాలపై 12% నుండి 5%కి తగ్గిందని, బియ్యం, పాలు కూరగాయలపై 0% జీఎస్టీ అని ఐటీ ఉద్యగుల వరంగా జీఎస్టీ తగ్గింపు జీఎస్టీ సంస్కరణ వలన యువత వెలుగులు మరియు నూతన ఒరవడి ఆరంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనందరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ జోగులు నిర్మలా, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు లక్ష్మణ్, సుందర్, నరేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు వీరమల్లు శివ, పుష్పానందం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు ఎండీవో కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ క్యూఆర్ కోడ్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌లు పాల్గొని పరిపాలనా సహకారం అందించారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ... కొత్త రేషన్ కార్డులను ఏటీఎం /జాబ్ కార్డు తరహాలో చిన్న సైజులో రూపొందించామని, పర్సులో పెట్టుకునే ఆధార్ కార్డు తరహాలో సులభంగా తీసుకెళ్లవచ్చునని పేర్కొన్నారు. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులు ఎక్కడైనా - ఎప్పుడైనా - ఇతర ఊర్లలోనూ రేషన్ సరుకులు పొందే అవకాశం కల్పించనున్నట్టు తెలిపారు. ప్రజల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నూతన స్మార్ట్ కార్డ్ విధానాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సాకారం చేశారని మంత్రి పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, సివిల్ సప్లైస్ శాఖల సమన్వయంతో అర్హులైన ప్రతి కుటుంబానికి ఈ ఆధునిక రేషన్ కార్డులు త్వరితగతిన అందజేస్తామని అధికారులు తెలిపారు.

## అక్టోబర్ 1న సీఎం చంద్రబాబు పర్యటన

విజయనగరం (చైతన్యరథం): దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో అక్టోబర్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ రామసుందర్ రెడ్డి, ఎస్పీ దామోదర్లు పరిశీలించారు. పింఛన్ల పంపిణీ, పింఛన్దారులతో ముఖాముఖి, ప్రజా వేదిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అధికారులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. జిల్లాస్థాయి అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు.

## విజయవాడ ఉత్సవ్ తగ్గేదేలే... ఐడిల్ విన్నర్ రెహాన్




విజయవాడ (చైతన్యరథం): విజయవాడ ఉత్సవ్ లో భాగంగా జిజ్ఞాస ఆర్ట్ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయవాడ ఐడిల్‌ను రెహాన్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక విజయవాడ ఛాంప్స్ విన్నర్ అవార్డ్‌ను కర్ణాటక పోక్ డ్యాన్స్‌తో అలరించిన నలందా గ్రూప్ సొంతం చేసుకుంది. విజయవాడ ఐడిల్ రన్నర్‌గా ఫ్రీ స్టైల్ డ్యాన్స్‌తో అలరించిన మైథిలికి రాగా, విజయవాడ ఛాంప్స్ రన్నర్ అవార్డ్‌ను క్లాసిక్ డ్యాన్స్‌తో ఆకట్టుకున్న తన్మయ గ్రూప్‌కి దక్కింది. జిజ్ఞాస ఆర్ట్ వర్క్స్ ఆధ్వర్యంలో ఈనెల 24, 25వ తేదీల్లో కె.ఎల్.యూనివర్శిటీలో ఆడిషన్స్ జరిగాయి. దాదాపు రెండు వేల మంది పాల్గొన్నారు. డ్యాన్స్, మ్యూజిక్, పోక్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించారు. సోలో పారిస్టిపెంట్స్‌కి విజయవాడ ఐడిల్, గ్రూప్‌గా పాల్గొన్న వారికి విజయవాడ చాంప్స్ అంటూ రెండు విభాగాల్లో పోటీలు నిర్వహించారు. విజయవాడ ఐడిల్, విజయవాడ ఛాంప్స్ ఫైనల్స్ సోమవారం పున్నమి ఘాట్‌లో జరిగింది. ఈ ఫైనల్స్‌కు ముత్తవరపు సుప్మ, జిజ్ఞాస సీఈవో గ్రాయత్రి, కేశినేని జానకి లక్ష్మీ, అపర్ణ, రాధిక, రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి జడ్జీలుగా వ్యవహరించారు. ఇక విజేతలకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, సామాజిక సంక్షేమ బోర్డ్ చైర్మన్ పోతుల బాల కోటయ్య, జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ప్రెసిడెంట్ ముత్తవరపు మురళీ కృష్ణ బహుమతులు అందజేశారు.



## మహిళా సంక్షేమమే... కూటమి ప్రభుత్వ ధ్యేయం : మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): మహిళా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, దేశం బాగుంటాయని పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన మెగా వైద్య, రక్తదాన శిబిరాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు 'స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తోందన్నారు. మహిళలకు వివిధ రకాల స్క్రీనింగ్ పరీక్షలకు వీలుంటుందని చెప్పారు. మహిళా సంక్షేమం కోసం ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని పేర్కొన్నారు.

## కళింగ వైశ్య అధ్యక్షులుగా కలివరపు మధు ఏకగ్రీవ ఎన్నిక

**• ఐక్యమత్యంగా పనిచేసి జాతి ప్రయోజనాలను కాపాడాలని కోరిన ఎమ్మెల్యే ఎంజీఆర్**




పాతపట్నం (చైతన్యరథం): కళింగవైశ్య సంక్షేమ సంఘ అధ్యక్షులుగా కలివరపు మధుసూదనరావుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా శాసనపురి మహేశ్వరావు వ్యవహరిస్తారని కళింగ వైశ్య నాయకులు తెలియజేశారు. నూతన కమిటీతో సహ పలువురు నాయకులు సోమవారం పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావుని ఎమ్మెల్యే కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులను, కమిటీని సత్కరించి అభినందించారు. జాతి ప్రయోజనాల కోసం ఐకమత్యంగా పనిచేయాలన్నారు. అలాగే నా తరపున కళింగ వైశ్య సంఘానికి పూర్తి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యరుకోల కృష్ణారావు, పూర్వపు అధ్యక్షులు శాసనపురి మధుబాబు, దేవరశెట్టి వెంకటరమణ, మోనంగి రాజు, కోరాడ మురళి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఎంజీఆర్‌ను సన్మానించిన బార్ అసోసియేషన్

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాలు మంజూరు చేయమని అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యే ఎంజీఆర్‌ని జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. ప్రజల న్యాయ అవసరాల కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎంజీఆర్‌కి కొత్తూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం పాతపట్నం కొత్తూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులు మీడియా సమావేశంలో పాల్గొని ప్రజల సమస్యలను ఎల్లప్పుడూ ముందుంచుతూ పోరాటం చేస్తున్న ఎమ్మెల్యేకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే గంటా శంకుస్థాపన



భీమిలి (చైతన్యరథం): రెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న రామాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గ్రామస్తులు రూ.20 లక్షలు, దేవాదాయ శాఖ సీజీఎఫ్ నిధులు రూ. 1 కోటి కలిపి మొత్తం రూ. కోటి 20 లక్షలతో నిర్మించనున్న దేవాలయానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పద్మనాభం-విజయనగరం మార్గంలో రెడ్డిపల్లి గ్రామ పరిధిలో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉండిపోవడాన్ని పరిశీలించారు. అనంతరం తుని వలస గ్రామంలో రూ.60 లక్షలతో నిర్మించనున్న రామాలయానికి కూడా పనుల కార్యక్రమ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి కసిరెడ్డి దామోదర్ రావు నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెదేపా మండల అధ్యక్షుడు కె.రమణ, ఆర్ పిఎన్ మూర్తి, కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# మహిళలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం



బుట్టాయగూడెం (చైతన్యరథం): గ్రామాల్లోని మహిళలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. సోమవారం బుట్టాయగూడెం సామాజిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారీ సశక్తి పరివార్ అభియాన్ పథకంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార ఉత్పత్తులు, కిట్ల ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షక వైద్యురాలు వసుంధర, పలువులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

**●వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందించిన అర్చకులు**



వినుకొండ / విజయవాడ (చైతన్యరథం): మూలనక్షత్రం సందర్భంగా బెజవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా దర్శనం చేసుకున్నారు వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు. సోమవారం ఆలయానికి చేరుకున్న చీఫ్ విప్ జీవీకి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు పలికి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మాట్లాడిన ఆయన గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం రోజున దర్శనభాగ్యం దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అన్నారు. శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి యజ్ఞం నిర్విఘ్నంగా ముందుకు సాగాలని, పోలవరం, అమరావతి త్వరితగతిన పూర్తి కావాలని, పెట్టుబడులు, పరిశ్రమలతో యువతకు పెద్దఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించాలని అమ్మవారిని ఈ సందర్భంగా మొక్కుకున్నట్లు తెలిపారు. పెద్దఎత్తున తరలి వస్తున్న భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం, పోలీసులు చేసిన ఏర్పాట్లతో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా శ్రీఘగతిన దర్శనాలు జరగడం ఆనందంగా అనిపించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి బ్రాండ్ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు

**● న్యూజెర్సీలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం**



న్యూజెర్సీ (చైతన్యరథం): అమెరికాలోని న్యూజెర్సీ నగరంలో గత ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడెల శివరాం, ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అక్కడ స్థిరపడిన మన రాష్ట్రానికి పలువురు ఐటీ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు శివరాంకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో నందమూరి తారక రామారావు, నవ్యాంధ్రప్రదేశ్ తొలిశాసన సభాపతి కోడెల శివప్రసాదరావు చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం కోడెల శివరాం మాట్లాడుతూ... ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు జాతికి ఒక గుర్తింపు తీసుకొస్తే... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలుగు వారు ప్రపంచంలో ప్రతి రంగంలో తెలుగు వారిని ప్రధాన పోటీదారునిగా నిలబడే సత్తా అందించి, ప్రపంచ చిత్రపటంలో తెలుగు వారికి ఒక చారిత్రాత్మక స్థానం కల్పించారని అన్నారు. నారా లోకేష్ ఆ స్థాయిని మరింత పెంపొందించేలా, భవిష్యత్‌లో తెలుగువారు, తమకు తామే పోటీ అంటూ శాసించ దగ్గ స్థాయికి వెళ్ళడంలో ప్రధానపాత్ర వహించడం చాలా గొప్ప విషయమన్నారు. నారా లోకేష్‌ని గత ప్రభుత్వ హయాంలో వైసీపీ వారు పెట్టిన ఇబ్బందులు దాటుకుంటూ ఒక గొప్ప శిల్పి లాగా తనని, తాను మలుచుకుంటూ భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించే ఉత్తమ నాయకత్వం గల నాయకునిగా మారిన తీరును మనం అందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మన తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా గూగుల్ డేటా సెంటర్‌ను మన రాష్ట్రంలో ఏర్పాటుకు కృషి చేయడం ఆర్సెలర్, రిలయన్స్, మిట్టల్, BPCL రిఫైనరీ, Google, TCS, cognizant వంటి మల్టీ నేషనల్ కంపెనీలను మన రాష్ట్రంలో నెలకొల్పి, రాష్ట్రాన్ని దేశానికే ఒక ఆదర్శ రాష్ట్రంగా, మన రాష్ట్రాన్ని తీర్చి దిద్దడంలో వారి కృషి అసమానం. ప్రతి పేదవాడి కుటుంబాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయం చాలా గొప్పది అంటూ, వారు ప్రతిష్ఠాత్మకమైన చేపట్టిన పీ4 అనే కార్యక్రమం గురుంచి తెలియజేస్తూ, ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా చరిత్రలో నిలిచిపోతుందని, ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం టీడీపీ బీజేపీ, జనసేన పార్టీలు ఒకే కుటుంబంలా కలిసి విజన్ 2047 కోసం పనిచేస్తూ రాజకీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి, 2029లో మరో మారు నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యే కార్యక్రమంలో ఈనాటి నుండి మనం ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అయ్యి రాష్ట్ర అభివృద్ధికోసం పాటుపడాలి అని అభ్యర్థన చేస్తూ, ఈ కార్యక్రమం నా జీవితంలో ఒక మరుపురాని అనుభూతిగా నిలిచిపోతుంది, కోడెల కుటుంబం మీద మీరు చూపిస్తున్న అభిమానం నాన్న ఆశయాన్ని కొనసాగిస్తూ, ఆయన నమ్మిన సిద్ధాంతం, కష్టమని ఏ కార్యకర్త వచ్చినా అర క్షణం ఆలస్యం చేయకుండా కాపాడుకోవాలనే ఉద్దేశంతో తుదిశ్వాస వరకు నిలబడతామని అన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ...

కోడెల శివప్రసాద్ తమకుతో గల ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. బ్రతికిన, మరణించినా పులి, పులే అన్నారు. ఇప్పటికీ ఆయన పేరు గుర్తుకు వస్తే వణికే బ్యాచ్ ఉన్నారంటే నమ్మిన వారి కోసం ఆయన నిలబడిన తీరు, ఎదుర్కొన్న పరిస్థితులు, ఆ పల్నాడు ప్రాంతంలో ఒక శాశ్వత ముద్ర వేసుకొని వెళ్ళిపోయారంటూ భావోద్వేగానికి లోనయ్యారు. కోడెలంటే పార్టీకి కట్టప్ప, కోడెలంటే ఒక నిజాయితీ, ఒక నమ్మకం, కోడెల గుర్తుకు వస్తే కోటప్పకొండ–క్యాన్సర్ ఆసుపత్రి ముందుగా గుర్తుకు వస్తాయని, అవి రెండు అభివృద్ధిలో వారు చేసిన కృషి భావితరాలకు ఆదర్శమని అన్నారు. మంత్రిగా రాష్ట్రానికి, నాయకుడిగా పార్టీకి చేసిన సేవలు తెలుగుదేశం పార్టీ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ దగ్గ వ్యక్తి కోడెల అని పలువురు తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ వీర్నాల, సుమన్ పూదోట, రవి పొట్లూరి(తానా), నాట్స్ ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి, హరిబాబు, అజయ్ వడ్లమూడి, జాగర్లమూడి, వంశీ వెనిగళ్ల, పవన్ చెన్నుపాటి, రంజిత్, ఎన్ఆర్ఐ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవల కోసం కృషి

**●ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యంపై ప్రజల్లో నమ్మకం కల్గించాం**

**●పాజిటివ్ సూచనలపై స్పందించి చర్యలు తీసుకుంటాం**

**●ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ అనంతరం మీడియాతో ఎమ్మెల్యే ఆదిరెడ్డి**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ వేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ... గతంలో 20శాతం సిబ్బంది ఉండేవారని, కూటమి అధికారంలోకి వచ్చాక వైద్యులను, సిబ్బందిని పెంచుకుంటూ రావడం వలన ఇంకా 40శాతం లోటు ఉందని తెలిపారు. కొన్ని స్పెషలిస్ట్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ ఇక్కడ జాయిన్ కావడం లేదని ఆయన తెలిపారు. ఇవన్నీ పరిశీలించి పక్కాగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వాసు చెప్పారు. రక్తం శాంపిల్స్ ఒకటికి రెండుసార్లు తీసుకుంటున్నారని ఫిర్యాదులు రావడంతో అకస్మాత్తుగా వచ్చి తనిఖీ చేసి, వివరణ కోరామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. థైరాయిడ్ తదితర కారణాల వలన ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. థైరాయిడ్ టెస్టింగ్ మిషన్ లో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో చెన్నై నుంచి టెక్నీషియన్స్ కూడా వచ్చారని, సరిచేయడానికి నాలుగైదు రోజుల సమయం పడుతుందని ఆయన తెలిపారు. అందుకే ఫ్రెష్‌గా శాంపిల్స్ తీసుకోవాల్సి వచ్చిందన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకున్నైనా సరే ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేశారు. మొదటినుంచీ ఇక్కడికి రావడం, సమస్యలు తెలుసుకోవడం, అవగాహన చేసుకుని పరిష్కరించడంతో చిన్నపాటి సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తమ దృష్టికి తెస్తున్నారని ఆయన తెలిపారు. ఇది మంచి సంప్రదాయమన్నారు. సక్రమమైన పద్ధతిలో సమస్యలను తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు. ప్రజలు నేరుగా తమకు చెప్పడం వలన తమకు వాస్తవ పరిస్థితులు తెల్సి పరిష్కరించడానికి వీలవుతుందని ఆయన అన్నారు. రోజూ 1600నుంచి 1800ఒపి రావడం, యాక్సిడెంట్ కేసులు రావడం జరుగుతోందని, ఇంతపెద్ద వ్యవస్థలో లోపాలు సహజమని ఆయన అన్నారు. అయితే చిన్నపాటి లోపాలు తరచూ జరిగితే నేరుగా తెలియజేయాలని ప్రజలకు ఎమ్మెల్యే వాసు సూచించారు. సిటీ స్కానింగ్ విషయమై అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే వాసు స్పందిస్తూ, రేడియాలజిస్ట్ వచ్చారని తెలిపారు. జీఎస్ఎల్ కాలేజీ వాళ్ళు, ఐఎంఏ నుంచి కూడా కొంతమంది పిజి స్టూడెంట్స్‌ని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండేళ్ల పనిచేసే విధంగా సపోర్ట్ చేస్తామని చెప్పారని ఎమ్మెల్యే వాసు తెలిపారు.

వాతావరణ మార్పుల వలన వ్యాధులు ఎక్కువ అవుతున్నాయని ఎమ్మెల్యే వాసు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. హెల్త్ డిపార్ట్ మెంట్ వాళ్ళు అప్రమత్తంగానే ఉన్నారని, ఎక్కడికక్కడ సచివాలయ ద్వారా సమీక్షించి, వారికి మార్గనిర్దేశం చేస్తున్నారని ఆయన చెప్పారు. అర్బన్ హెల్త్ సెంటర్లు నగరంలో 8ఉన్నాయని, అక్కడ కూడా ఒపి రోజుకి 80వరకు కేసులు వస్తున్నాయని, ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రిపై వత్తిడి తగ్గుతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కల్గించగలిగామని అందుకే కూటమి వచ్చాక అర్బన్ హెల్త్ సెంటర్లలో ఒపి పెరగడమే కాకుండా జీజీహెచ్‌లో కూడా ఒపి పెరిగిందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ప్రయివేటు హాస్పిటల్స్ కన్నా ప్రభుత్వ ఆసుపత్రులలో ఇంకా మంచి వైద్యం అందుతుందన్న భరోసా కల్గించగలిగామని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# కొవ్వూరులో లోక్ కళ్యాణ్ మేళా




కొవ్వూరు (చైతన్యరథం): కొవ్వూరులోని మున్సిపల్ కార్యాలయం నందు నిర్వహించిన లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వీధి వ్యాపారులు పొట్టేని వీధి వ్యాపారులకు వారి అర్హతను బట్టి 8 పథకాలను అనుసంధానించారు. ఆయా పథకాల గుర్తింపు, ఆరోగ్య కార్డులు అందజేయడంతో పాటు డిజిటల్ చెల్లింపులపై అవగాహన అలాగే పీ.ఎం స్వానిధి కింద మొదటిసారి ఋణం తీసుకునే వారికి రూ.15,000లు రెండవ విడత తీసుకునే వారికి రూ.25,000లు మూడవ విడత వారికి రూ.50,000లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందు కోసం వీధి విక్రయదారులు తమ ఆధార్, పాన్‌కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్, జిరాక్సులు ఫోన్ నంబర్‌తో రావాలని, పట్టణంలోని వీధి విక్రయదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కోరారు.

## నూతన జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు రూ.8వేల కోట్ల ప్రయోజనం

**●కేంద్రప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు రూ.8వేల కోట్ల మేర ప్రయోజనం చేకూరుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... ఈ సంస్కరణలు రైతులు, మహిళలు, చిన్న వ్యాపార వర్గాలకు గేమ్‌చేంజర్ అవుతాయని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 వల్ల రాష్ట్రానికి రూ.8వేల కోట్ల అదనపు ఆదాయం లభించనుందని, పాఠ్యపుస్తకాలు, మందులు, ట్రాక్టర్లు వంటి అవసరమైన వస్తువులపై పన్ను తగ్గింపుతో ప్రజల ఖర్చులు తగ్గి కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. ధరలు తగ్గడం వలన ఎంఎస్ఎంఈ రంగం బలోపేతం అవుతుందని, వ్యాపారులు, ఉద్యోగులు, నిపుణులందరికీ లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఎరువులు, వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12%- %18% నుంచి 5%కు తగ్గించడంతో రైతుల ఉత్పత్తి ఖర్చు గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. కోల్డ్ స్టోరేజ్, సాగునీటి సేవలపై జీఎస్టీ పూర్తిగా తొలగించడం వల్ల పంటలు ఎక్కువకాలం నిల్వ చేయడం, మంచి ధరలకు అమ్మకం సాధ్యమవుతుందని వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నామని గుర్తుచేశారు.దీని వలన వ్యవసాయ రంగానికి భారీ ఊరట లభించిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వెల్లడించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా లక్షలాది మహిళలు ప్రతిరోజూ ప్రయోజనం పొందుతున్నారని, తల్లికి వందనం పథకం ద్వారా బాలికల విద్యకు భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. సానిటరీ నాప్‌కిన్స్, మహిళల ఆరోగ్య కిట్లపై జీఎస్టీ పూర్తిగా రద్దు కావడం, హ్యాండ్లూమ్ చీరలు, హ్యాండీక్రాఫ్ట్స్‌పై పన్ను తగ్గింపుతో మహిళా కళాకారిణులకు పెద్ద ఊరట లభిస్తుందని, మహిళా సాధికారతపైనా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్టు తెలిపారు. ఉత్పత్తి ఖర్చులు తగ్గడం వలన SME పోటీశక్తి పెరుగుతుందని, కొత్త పరిశ్రమలు వస్తాయని, రాష్ట్ర GDPలో 15% వృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. హార్టికల్చర్, టెక్స్టైల్ రంగాలకు మార్కెట్ లింకేజ్ కల్పించడం ద్వారా రాష్ట్రానికి రూ.8,000 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని వివరించారు.చిన్న, సూక్ష్మ పరిశ్రమలకు కూడా ఈ జీఎస్టీ సంస్కరణలు ఆశీర్వాదమని ఎమ్మెల్యే తెలిపారు. "జీఎస్టీ 2.0 రైతులు, మహిళలు, చిన్న వ్యాపారులందరికీ మేలు చేస్తోంది. ఇది రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా విజన్ 2047 లక్ష్యాలను చేరుకునే దిశగా ఒక పెద్ద అడుగు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

## కాకినాడకు చెందిన తోట అన్నవరం బృందంచే ప్రదర్శించిన తోలుబొమ్మలాట



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో "సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ" సారథ్యంలో వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివల్ "విజయవాడ ఉత్సవ్" నగరంలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం నందు కాకినాడకు చెందిన తోట అన్నవరం బృందంచే ప్రదర్శించిన తోలుబొమ్మలాట జానపద కళలపై మక్కువ పెంచింది. రామాయణంలోని కథా సారాంశాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపిస్తూ తోలుబొమ్మల ప్రదర్శన కనువిందు చేసింది.కాకినాడకు చెందిన తోట అన్నవరం బృందంచే ప్రదర్శించిన ప్రాచీన కళలలో ఒకటైన తోలుబొమ్మలాట ప్రేక్షకులను అబ్బురపరిచింది.

## జీఎస్టీ తగ్గింపుతో మెరుగుపడిన ప్రజల ఆర్థిక పరిస్థితి

సత్తెనపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిన విధంగానే జీఎస్టీ తగ్గింపుతో ప్రజల తలసరి ఆదాయం మెరుగుపడుతుందని తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం సత్తెనపల్లి టౌన్ పర్యటించి పలు కిరాణా, మెడికల్, ఎలక్ట్రానిక్ పలు దుకాణాలను సందర్శించి వ్యాపారస్తులు, వినియోగదారులతో కొమ్మలపాటి మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపుపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ... దేశంలో విప్లవాత్మమైన మార్పులతో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి జీఎస్టీని తగ్గించారని, దీని వలన సామాన్యులకు ఆర్థిక ప్రయోజనంతో పాటు పొదుపు పెరుగుతుందని కొమ్మలపాటి చెప్పారు. ఒక్కొక్క కుటుంబానికి నెలకి మూడు వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల వరకు లబ్ది చేకూరుతుందన్నారు. తగ్గించిన జీఎస్టీ అమలకు వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు. దీపం పథకంలో మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, స్త్రీ శక్తిలో ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణంతో ఇప్పటికే ప్రజలు పొదుపు చేసుకుంటున్నారన్నారు. మరింతగా ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చేందుకు జీఎస్టీ తగ్గింపు దోహదపడుతుందన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజల సుఖశాంతులకు, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలి : ఎంపీ కేశినేని శివనాథ్

**●మూల నక్షత్రం సందర్భంగా కుటుంబ సమేతంగా దుర్గమ్మను దర్శించిన ఎంపీ**



విజయవాడ (చైతన్యరథం) : విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. దసరా ఉత్సవాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన మూలా నక్షత్రం సందర్భంగా సోమవారం ఉదయం ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి దర్శనానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఎంపీ కేశినేని శివనాథ్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు సతీమణి జానకిలక్ష్మి, తనయుడు వెంకట్ పాల్గొన్నారు. సరస్వతీ దేవి అలంకారంలో కొలువైన అమ్మవారిని ఎంపీ కుటుంబ సమేతంగా దర్శించుకుని, రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, ఆరోగ్యకరమైన జీవనం, సుభిక్షాభివృద్ధి కోసం ప్రార్థించారు. దర్శనం అనంతరం వేదపండితులు ప్రత్యేక వేదాశీర్వచనాలు అందించి, ఎంపీ దంపతులకు అమ్మవారి ప్రసాదం మరియు చిత్రపటం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ మూలా నక్షత్రం రోజున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించే అవకాశం తనకు రెండోసారి లభించడం అదృష్టంగా భావిస్తున్నానని, అమ్మవారి కరుణ, అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నాను. ప్రజలందరూ సుఖశాంతులతో, ఆరోగ్యంతో జీవించాలి. మన రాష్ట్రం, మన దేశం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని నేను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను" అని తెలిపారు

## రైతాంగానికి అన్యాయం జరగదు : వీరంకి గురుమూర్తి




విజయవాడ (చైతన్యరథం): గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన మరి ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా వస్తున్న ఉపనదుల నుండి పెద్దఎత్తున కృష్ణ నదిలోకి వరద నీరు రావడం వలన బ్యారేజ్ దిగువ భాగంలో లోతట్టు లంక భూములు మునిగిపోవడం రైతాంగం ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిదని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చాగంటి తిమ్మారెడ్డి అన్నారు. దీనివలన రైతాంగం తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని, కానీ రైతాంగానికి ఈ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని గౌరవ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా తరపున తెలియజేస్తున్నామని అన్నారు. గత రెండు నెలలుగా నుంచి కృష్ణా నదికి వరద వస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు రాష్ట్ర జిల్లా నీటిపారుదల శాఖ అధికార యంత్రాంగం ఒక క్రమ పద్ధతిలో వరద నీటిని పంటలకు నష్టం జరగకుండా విడుదల చేయడం జరిగిందని అన్నారు.

ఈ విషయంలో ముఖ్యమంత్రి పాత్ర ప్రశంసనీయమని అన్నారు. స్థానిక శాసనసభ్యులకు జ్వరంతో ఇబ్బంది పడటం వలన రాలేకపోయారని, కానీ అధికార యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా ఇప్పటికే మరబోటులను, ఎన్‌డిఆర్‌ఎఫ్ టీమ్‌లను సిద్ధం చేశారని, లంక గ్రామాల్లో ఉన్నటువంటి పశువులు ఎడ్లు, గొర్రెలను తరలించామని చెప్పారు. వరద ప్రవాహం తగ్గిన తరువాత లోతట్టు భూములలో ఏదైనా పంటలకు నష్టం జరిగి ఉన్నట్లయితే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రైతులకు తగిన న్యాయం చేసే విధంగా, శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ద్వారా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు నక్కలపూడి మురళి, ఎంఎం దొల వల్లూరు రాంబాబు, గొరిపర్తి శ్రీనివాసరావు, ఉయ్యూరు చిట్టిబాబు, ఎండి ఇర్ఫాన్ అబ్దుల్, సలాం బుడే పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలు చేస్తాం : యార్లగడ్డ వెంకట్రావు

**●విమానాశ్రయ నిర్వాసితుల కోసం ప్రత్యేక అధికారిని నియమించాలి**



గన్నవరం (చైతన్యరథం): గత ఎన్నికల్లో కూటమి పార్టీలు ప్రకటించిన ఎన్నికల హామీలైన సూపర్ సిక్స్ పథకాలను, గన్నవరం నియోజకవర్గంలో తాను ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో సోమవారం ఉదయం లైట్ హౌమ్ వైద్యశాలను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ... ఈ వైద్యశాలలో పేదలకు కేవలం పది రూపాయలు ఫీజుతో వైద్యం అందించడంతోపాటు, మందులు, రక్త పరీక్షల్లో 50% రాయితీ ఇస్తారని తెలిపారు. గత ఎన్నికల్లో తాను ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా మలవల్లి పారిశ్రామిక వాడను ఇప్పటికే పునరుద్ధరించామని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని త్వరలో ప్రభుత్వం నెరవేరుస్తుందని చెప్పారు. పోలవరం ఏలూరు కాలువ అనుసంధానికి గతంలో టీడీపీ ప్రభుత్వం రూ.15.60 కోట్లు కేటాయించగా తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో నాయకులు కాంట్రాక్టర్లను పెద్ద మొత్తంలో కమిషన్లు కోరడంతో కాంట్రాక్టర్ పారిపోయాడని ఆరోపించారు. ప్రస్తుతం ఈ అనుసంధానానికి రూ.30 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసినట్లు యార్లగడ్డ వివరించారు. ఈ రెండింటి అనుసంధానం వల్ల దాదాపు 80వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న 12.50 ఎకరాల ప్రభుత్వ భూమిని కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం కోసం సిఆర్డీఏకి బదిలీ చేశామని కన్వెన్షన్ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. ట్రిబుల్ ఐటీ గచ్చిబౌలి శాఖను గన్నవరంలో ఏర్పాటు చేయించేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చాయన్నారు. తాత్కాలికంగా మేధా టవర్స్‌లో తరగతులు నిర్వహించేందుకు మంత్రి లోకేష్ ప్రత్యేక అనుమతులు ఇచ్చారని యార్లగడ్డ వివరించారు. పెద్ద ఆవుటపల్లిలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. గన్నవరం నియోజకవర్గంలో సుమారు 85శాతం వరకు రహదారులపై గుంతలు మరమ్మత్తులు చేశామని మరో 15శాతం గుంతలు పూడ్చాల్సి ఉందన్నారు. మల్లవల్లి పారిశ్రామిక వాడలో తాజాగా 240 మంది పారిశ్రామికవేత్తలకు పరిశ్రమలు ఏర్పాటు కోసం భూములు రిజిస్ట్రేషన్ చేశామని, మరో వందమందికి చేయాల్సి ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గన్నవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు 8వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, రాబోయే రెండు నెలలలో అశోక్ లేలాండ్ కంపెనీలో 1200 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు యార్లగడ్డ భరోసా ఇచ్చారు.

# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

## ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వెల్లడి



జలదంకి, (చైతన్యరథం): జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక గ్రామంలో ఖరీఫ్ సీజన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతన్నలతో మాట్లాడుతూ, "రైతు ప్రభుత్వం" అనగానే గుర్తొచ్చే పేరు తెలుగుదేశం ప్రభుత్వం అని స్పష్టం చేశారు. రైతు రాబడి పెరిగే దిశగా, రైతు కష్టాలు తగ్గించే దిశగా, రైతు గౌరవం కాపాడే దిశగా తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి ఒక్క అడుగూ వేస్తోందని ఆయన ఉద్ఘాటించారు. ఈ ప్రభుత్వం రైతన్నకు అండదండలుగా నిలిచి, ఆయనకు రావలసిన ప్రతి హక్కు, ప్రతి లబ్ధి సమయానికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని వివరించారు. అంతేకాకుండా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, రైతు బిడ్డల భవిష్యత్తు బలపడేలా కృషి జరుగుతోందని చెప్పారు. అంతేకాకుండా రైతన్నలు ఆర్థికంగా బలపడే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలియజేశారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రైతు సమాజానికే కాకుండా, ప్రతి గ్రామీణ కుటుంబానికీ దీవెనలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఆ పథకాలతో రైతు మాత్రమే కాదు, పల్లె ప్రజలందరి జీవితాలు సుఖసంతోషాలతో నిండిపోతాయని శాసనసభ్యుడు విశ్వాసం వ్యక్తం చేశారు. రైతు చెమట చుక్క ప్రతి ఒక్కటి ధాన్యపు గింజగా మారుతుంది. ఆ గింజతోనే దేశం జీవిస్తుందని, అలాంటి రైతన్నకు అండగా నిలబడటమే తెలుగుదేశం ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని కాకర్ల సురేష్ తెలియజేశారు.

# పేదలకు సీఎం సహాయనిధి వరం

## వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద పీట, కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి, (చైతన్యరథం): అనారోగ్యం బారిన పడి వివిధ ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. సోమవారం కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 47 మందికి రూ.30,50,513 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటివరకు 639 మంది లబ్దిదారులకు మొత్తం రూ.5,80,26,131 సహాయం అందించామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఇప్పటివరకు 955 అప్లికేషన్లు అందగా, వాటిలో 639 మందికి నిధులు జమ చేశామని, మిగతా లబ్ధిదారులకు త్వరలోనే సహాయం అందజేస్తామని స్పష్టం చేశారు. వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తున్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా పేదల కోసం సహాయం చేసేందుకు ముఖ్యమంత్రి ముందుకొస్తున్నారు. రోజూ సగటున 60 మంది రిలీఫ్ ఫండ్ కోసం మన వద్దకు వస్తున్నారని, ఎవ్వరినీ నిరాశపరచకూడదన్న దృఢ సంకల్పంతో సీఎం ముందుకు వెళ్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల వరకు బీమా సౌకర్యం లభిస్తుందని, ఇది ప్రజలకు గొప్ప ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఆయన తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఏ ఒక్కరు వైద్యానికి అప్పులపాలు కాకూడదు అన్నదే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అక్టోబర్ 4వ తేదీన ఆటో డ్రైవర్స్ సేవలో పథకం క్రింద ఆటో డ్రైవర్లకు సహాయం చేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలతో పాటు చిన్న వ్యాపార వర్గాలకూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, కండ్లగుంట మధుబాబు నాయుడు, పోట్లూరి శ్రీనివాసులు, అల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రైతులకు వెన్నూ దన్నూ కూటమి ప్రభుత్వమే

## కూటమి ప్రభుత్వం పై వైసీపీ అసత్య ప్రచారాలు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



గిద్దలూరు, (చైతన్యరథం): రైతుల పై మాజీ సీఎం జగన్ రెడ్డి మొసలి కన్నీరు కారుస్తున్నారని గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి వ్యాఖ్యానించారు. గిద్దలూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో సొసైటీ బ్యాంక్ ఆధ్వర్యంలో సబ్సిడీ పై ప్రభుత్వం అందించే డీఏపీ, యూరియా పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పాల్గొని రైతులకు యూరియా, డీఏపీ ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనవసరంగా కూటమి ప్రభుత్వం పై బురద జల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో రైతులకు ఏమి మేలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తూ, వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు. రూ. 2740 విలువ గల డీఏపీని సబ్సిడీ పై రూ. 1350 లకు, రూ. 2150 విలువ కలిగిన యూరియాను రూ. 266 లకే అందిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మాజీ సీఎం జగన్ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలతో పాటు అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాత ప్రభుత్వమన్నారు. రైతులకు వెన్నుపోటు పొడిచిన వైసీపీ పాలకులు నేడు కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వైసీపీ చేస్తున్న నీచ రాజకీయాలను రాష్ట్ర ప్రజలు సహించరని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు.



# కడదాకా టీడీపీ కోసం పనిచేస్తాం

## రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జీ నరసింహ యాదవ్

తిరుపతి, (చైతన్యరథం): జీవితాంతం తెలుగుదేశం పార్టీ కోసం పనిచేస్తానని రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ తన టీడీపీ పార్లమెంటు అధ్యక్ష పదవికి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నాకు సహకరించిన స్థానిక నాయకులకు తనపై నమ్మకంతో పదవులను అప్పజెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 1982 నుంచి వార్డ్ కార్యకర్త నుంచి అనేక పదవులలో ఉంటూ స్థానిక ప్రజలకు సేవచేస్తూ పార్టీ బలోపేతానికి తమ కుటుంబంతో సహా పనిచేస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ అభిమానిగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నాయకులతో కలిసి పనిచేశానన్నారు. అక్రమాలపై ప్రశ్నిస్తున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్లు రాక్షస పాలన కొనసాగిందన్నారు. ప్రభుత్వంతో చంద్రన్న పాలనలో రాష్ట్రం రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సంతోషంగా జీవిస్తున్నారని అన్నారు. దసరా వంటి పండగలు కోసం ప్రజలకు నిత్యవసర వస్తువులు మొదలుకొని అన్ని వస్తువుల పైన జీఎస్టీలో భారీగా తగ్గించిన కుటుంబ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ చార్జీలు కూడా తగ్గిస్తున్నారన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ చైర్మన్ సదా శివం టీఎన్టీయూసీ నాయకులు కొట్టి హేమంత్ రాయల్ యశ్వంత్ రెడ్డి, రాజయ్య, రవి శంకర్ యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, (చైతన్యరథం): క్లీన్ గ్రీన్‌ఉత్సవ్‌ను పురస్కరించుకుని తూకివాకంలోని ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఆవరణలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పొరేషన్ కమిషనర్ మౌర్యల మొక్కలు నాటారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి, సదానందం, అధికారులు, సిబ్బంది కలసి సుమారు ఐదు వందల మొక్కలు ప్లాంట్‌లో నాటారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ కార్పొరేషన్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. అక్టోబర్ రెండవ తేది వరకు జరిగే స్వచ్ఛత హి సేవ లో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కమిషనర్ ఎన్. మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ లో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మూడు థీమ్ లుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాల్లో సి.టి.యు. నిరంతరం శుభ్రం చేయని ప్రాంతాలను శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దడం, సఫాయి మిత్ర సురక్ష లో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు చేయించడం, గ్రీన్ ఉత్సవ్ లో భాగంగా మొక్కలు నాటుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి లు మూర్తి, మధు, మేనేజర్ హాసీవ్ పాల్గొన్నారు.

# కొత్త ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జి ఎరిక్సన్ బాబు

యర్రగొండపాలెం, (చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీలో ఎన్నికైన ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు ఘనంగా సన్మానించి వారికి నియామక పత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వంలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి విద్యార్థుల విద్యా నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి పి



ఆంజనేయులు, ఏఎమ్సీ చైర్మన్ చేకూరి సుబ్బారావు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి

## రూ. 1 కోటి 94 లక్షల రూపాయలతో పీహెచ్సీకి భూమిపూజ చేసిన మంత్రి సవిత



పరిగి, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమని మంత్రి సవిత తెలిపారు. పరిగి మండలంలోని ఊటుకూరు గ్రామంలో 1కోటి 94 లక్షల రూపాయాల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి స్థానిక అధికారులు నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా ఆరోగ్యకేంద్రం భవనం లేకపోవడంతో పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉన్నా దాదాపు 25వేల మంది ప్రజలు పీహెచ్సీ పరిధిలో ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరికి అద్దె భవనాల్లో మందుల కొరతతో ఇబ్బందులు పడుతుండేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 15 నెలల్లో అభివృద్ధి పనుల్లో భాగంగా మండల వ్యాప్తంగా రూ.5కోట్లతో 56 సీసీరోడ్ల పనులు పూర్తి చేశామన్నారు. 44 గోకుల్ షెడ్లు, రూ.50లక్షలతో బీసీ హాస్టల్ మరమ్మతులు, సీఎం రిలీఫ్ ఫండ్ రూ.25 లక్షలు, రూ.10లక్షల అంగనవాడీలో తాగునీటికోసం, తిరుమలదేవరపల్లి నుంచి విట్టాపల్లి వరకు రూ.కోటితో బీటీ రోడ్డు పనులు పూర్తీచేశాం. తొందరలోనే మండల వ్యాప్తంగా శిక్షణ పొందిన 300 మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శ్రీరంగరాజులపల్లి చిరకాల కోరిక పరిగి నుంచి శ్రీరంగరాజులపల్లి వరకు రూ.3.50కోట్లతో రోడ్డు నిర్మాణానికి త్వరలో భూమిపూజ చేసామన్నారు. రూ.3 కోట్ల తో సబ్స్టేషన్ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో విద్యుత్ శాఖమంత్రితో కలిసి దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి పనులు పూర్తి చేస్తామన్నారు.

### గాలికూతలు కూసేవారు గ్రామాల్లోకి వెళ్లి చూడండి

కొంతమంది వైసీపీ నాయకులు పనిగట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు లేదంటూ గాలికూతలు కూస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాం టివారు స్వయంగా గ్రామాల్లో వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు పరిశీలించాలన్నారు. ఇలాంటి గాలికూతలు కూసేవారికి రానున్న సర్పంచ్ ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించి తమ సత్తా చాటుకుంటామన్నారు. గ్రామంలోని వైసీపీ నాయకులు అభివృద్ధి కోసం ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



కొత్తచెరువు మండలం, పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజలు చేసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్

# తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు

## ఆహ్వానించిన ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సర్వేపల్లి, (చైతన్యరథం): నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కొత్తగా చేరడానికి వచ్చిన నాయకులు కార్కర్తలకు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. టీడీపీలో చేరిన వారిలో పులిమి చిరంజీవి, చల్లా సుబ్బరామయ్య, వెంకట రమణయ్య, మాతంగి పెంచలయ్య, చెలగల వెంకటస్వామి, రామయ్య, ఈపూరు వెంకటరమణయ్య, ఇండ్ల వెంకటరమణయ్య, మద్దాలి మస్తానయ్య, ఈపూరు వెంకటప్రసాద్, బల్లవోలు రఘురామయ్య, తాటిపర్తి మోహన్, ఆదూరు రామప్రసాద్, పామర్తి వెంకటేశ్వర్లు, లంకా వెంకయ్య తదితరులు ఉన్నారు.







# స్వర్ణరథంపై సప్తగిరీశుడు

తిరుమల, చైతన్యరథం): శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలు, భజనబృందాల కోలాహలం, మంగళవాయిద్యాల నడుమ తిరుమాడవీధుల్లో స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణరథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడం వల్ల లక్ష్మీదేవి కరుణతో సంపదలు. భోగభాగ్యాలూ, భూదేవి కరుణతో సమస్త ధాన్యాలూ, శ్రీవారి కరుణతో సర్వశుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. కార్యక్రమంలో భక్తులతోపాటు ఈవో అనిల్ సింఘాల్ టీటీడీ ప్రతినిధులు పాల్గొన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు భద్రతా చర్యలను అధికారులు సమీక్షించారు.

# కోడూరులో టీడీపీ భారీ ర్యాలీ

## సారథ్యం వహించిన కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి

రైల్వేకోడూరు, (చైతన్యరథం): ప్రజల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తపన, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి వల్ల జరిగిన సంస్కరణల ఫలితాలను చాటుతూ రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సవరణలు, వాటి ప్రభావం, ప్రజలకు, చిన్న వ్యాపారులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై విస్తృత చర్చ జరిగింది. అనంతరం పలు షాపుల వద్దకు వెళ్లి జిఎస్టి సంస్కరణలపై వివరణ కూడా ఇచ్చారు .ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, జీఎస్టీ సంస్కరణల ద్వారా కలిగిన మేలును వివరిస్తున్నామన్నారు. సాధారణ కుటుంబాలు, వ్యాపారులకు అందే నేరుగా పొదుపు ఫలాలను వారికి చేరవేయడం కోసం కృషి చేస్తున్నామన్నారు. అగ్ర నాయకత్వ ఆలోచనలను క్షేత్రస్థాయికి తీసుకెళ్ళడం ద్వారా, ప్రభుత్వం తీసుకుంటున్న చొరవలను ప్రజలకు అవగాహన కల్పించగలుగుతామన్నారు. జీఎస్టీ రిఫార్మ్స్ ప్రజలకు నేరుగా లాభాన్ని అందిస్తాయన్నారు. ప్రభుత్వం మధ్య తరగతి, పేదల ప్రభుత్వంగా పరిగణించబడేలా చేస్తాయన్నారు. ఈ సవరణ కారణంగా ప్రభుత్వానికి వేలకోట్లలో నష్టం వాటిల్లే అవకాశం ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఇదే విషయంపై షాపు యజమానులు తమ హర్షాన్ని వ్యక్తం చేశారన్నారు. ప్రజలకు నేరుగా లాభాలు అందించే జీఎస్టీ సంస్కరణలు, కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు విజన్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తపనను ప్రజలు హృదయపూర్వకంగా అభినందిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో రైల్వే కోడూరు నియోజకవర్గం కూటమి నేతలు ,పలు అధికారులు పాల్గొన్నారు.



# వాల్మీకి కళ్యాణ మండపానికి భూమి కేటాయించండి

## మంత్రి సవితకు వినతి పత్రం అందజేసిన సోమందేపల్లి బోయ నాయకులు



పెనుకొండ, (చైతన్యరథం): రామాయణం రచించిన బోయ వాల్మీకి మహర్షి ప్రపంచానికి సీతారాముల గురించి రామాయణంలో వివరించారని, అటువంటి మహర్షిని గుర్తించాలని బోయ వాల్మీకి కులస్తులు వాపోయారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సవితను కలిశారు. సోమందేపల్లి మండల బోయ వాల్మీకి కులస్తులు, సోమందేపల్లి మండల కేంద్రంలో తమ కులానికి ఒక ఎకరా భూమి కేటాయించాలని కోరారు. ఆ భూమిలో సీతారాముడు లక్ష్మణ ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి, భజన మందిరానికి, కమ్యూనిటీ భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని మంత్రి సవితకు వినతిపత్రం అందించారు, పెనుకొండ నియోజకవర్గంలో అత్యధిక ఓటు శాతం కలిగి ఉన్న బోయ వాల్మీకి కులస్తులను గుర్తించి, బోయ వాల్మీకి కులస్తుల అభివృద్ధికి దోహదపడాలన్నారు. వారి సమస్యలను మంత్రి విని సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యకు పరిష్కారం చూపుతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బోయ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు, హిందూపురం పార్లమెంటు తెదేపా కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్, రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, సోమందేపల్లి మండల వాల్మీకి సంఘం అధ్యక్షుడు ముష్టి కోవెల వెంకటేష్, మల్లీ హనుమంతు, సీనియర్ పాత్రికేయులు బోయ శ్రీనివాసులు, నరిగప్ప వెంకటేష్, గుడిపల్లి మాజీ సర్పంచ్ చలపతి, యూత్ నరసింహమూర్తి, మాజీ డీలర్ రామాంజనేయులు, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ సభ సంఘటనపై ఎవరి వాదనలు వారివి

**- తొక్కిసలాటపై రాజకీయ పోస్టుమార్టం**

**- టీవీకే నేతలపై కేసులు**



కరూర్ జిల్లాలో టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై రాజకీయ కోణంలో పోస్టుమార్టం మొదలయింది. దీనిలో కుట్ర కోణం ఉందని, విజయ్ ర్యాలీకి వచ్చిన తర్వాత కొంత సమయం పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని చేసిన ఆరోపణలపై తమిళనాడు విద్యుత్తు బోర్డు స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని ఆ రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి ధ్రువీకరించారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. ఆ రోజు రాత్రి ఈ రోడ్డులోని వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ.. టీవీకే నుండి లేఖ అందిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని.. విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారన్నారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించామన్నారు. ఈ విషయంపై ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం స్పందిస్తూ, తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని తెలిపింది. ఆ పార్టీ ఏర్పాటు చేసిన జనరేటర్లలో తలెత్తిన సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు. అయితే ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. తమ నేత విజయ్ ర్యాలీ వేదికకు చేరుకున్నప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేశారని పేర్కొంది. దీంతో అభిమానులు ఆయన్ను చూసేందుకు ముందుకు కదిలారని, ఈ క్రమంలోనే తొక్కిసలాట జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. తొక్కిసలాటకు ముందు కొంతసేపు కరెంటు సరఫరా నిలిచిపోయినట్లు పలువురు ప్రత్యక్షసాక్షులు చెప్పున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.

**రూ.20 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిన విజయ్**

తొక్కిసలాట ఘటన నేపథ్యంలో టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సి ఆనంద్, పార్టీ కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మతియళగన్, నిర్మల్కుమార్ సహా నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విజయ్ను అరెస్టు చేయవచ్చనే ఊహాగానాలు వినిపించాయి. చెన్నైలోని ఆయన నివాసం వద్ద –అదనపు పోలీసు భద్రత కల్పించారు. మరోవైపు మృతుల కుటుంబాలకు రూ.30 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.2 లక్షల చొప్పున విజయ్ పరిహారం ప్రకటించారు. ఈ మొత్తం జరిగిన నష్టాన్ని భర్తీ చేయలేదని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ. లక్ష చొప్పున పరిహారం ప్రకటించిన సంగతి తెలిసిందే. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం. పోలీసుల వైఫల్యాలపై విచారణ చేపట్టాలని జీవీకే ప్రతినిధులు మద్రాస్ హైకోర్టు మదురై దర్మాసనాన్ని ఆశ్రయించారు. తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ ఆర్.ఎన్. రవి నివేదిక –కోరారు.

## మళ్లీ స్నేహితులుగానే కలిసిన భారత్ ఇటలీ ప్రధానులు

*మెలోనీ పుస్తకానికి ముందుమాట రాయడం గౌరవం : మోదీ*




భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఈ స్నేహంతో మెలోనీ పుస్తకానికి మోదీ ముందుమాట రాశారు. మేలోనీ ఆత్మకథ ఇండియన్ ఎడిషన్ను త్వరలో మార్కెట్లోకి తీసుకురానున్నారు. దీనిని హర్ మన్ కీ బాత్ అని అభివర్ణించిన ప్రధాని మోదీ, తానే ముందుమాట రాశారు. అది తనకు దక్కిన గొప్ప గౌరవం అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "పీఎం మెలోని జీవితం, నాయకత్వం కాలంతో సంబంధం లేని సత్యాలను మనకు గుర్తుచేస్తాయి. ఈ ఉత్తేజకర జీవిత చరిత్రకు భారత్లో మంచి ఆదరణ లభిస్తుంది" అని రాసుకొచ్చారు. సాంస్కృతిక వారసత్వం, సమానత్వంపై ఆమెకు అమితమైన విశ్వాసం ఉందని కొనియాడారు. ఎన్నో అంశాల్లో ఇరుదేశాల మధ్య సారూప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ బుక్ అసలు వెర్షన్ 2021లోనే పబ్లిష్ అయి, బెస్ట్ సెల్లర్గా నిలిచింది. అప్పుడు మెలోనీ విపక్షంలో ఉన్నారు. 2025, జూన్లో దీనిని అమెరికాలో విడుదల చేశారు. అప్పుడు దానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు ముందుమాట రాశారు. ఈ పుస్తకంలో మెలోన్ తాను ఎదుర్కొన్న సవాళ్లు. ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. కాగా.. మోదీ, మెలోనీలు దిగిన ఫొటోలు ఎప్పుడూ నెట్టింట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్న సంగతి తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరూ సెల్ఫీ తీసుకున్నారు. దీన్ని మెలోని ఎక్స్లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్ ట్యాగ్ను జత చేశారు. అప్పటినుంచి పదం ట్రెండ్ అయ్యింది. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ.. "స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఇటలీ, కెనడాలో జరిగిన 27 సదస్సులోనూ వీరు దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి.

## ఆకట్టుకుంటున్న రావణాదుల బొమ్మలు

**- దసరా బొమ్మల తయారీలో విలక్షణ పోకడలు**

**- పిల్లల కోసం ఉత్తర్ ప్రదేశ్ కళాకారుల దృష్టి**




దసరా పండగ సందర్భంగా రావణుడి దిష్టిబొమ్మలు దహనం చేయడం సర్వసాధారణం. ఈ ఏడాది హరియాణాలోని సిర్సాలో జిలేబీ ఆకారపు మీసాలతో రూపొందించిన రావణుడి దిష్టిబొమ్మలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. 70 అడుగుల పొడవున్న ఈ దిష్టిబొమ్మను ఢిల్లీకి చెందిన కళాకారుడు బాబా భగత్ రూపొందించారు. రావణ, కుంభకర్ణ, మేఘనాథ్ తదితరుల దిష్టిబొమ్మలు తయారు చేయడంలో ఆయనకు 40 ఏళ్లకుపైగా అనుభవం ఉంది. "ఈసారి మేం సిర్సావాసులకు భిన్నమైనదానిని చూపించాలనుకున్నాం. జిలేబీ ఆకారపు మీసాలతో ఉన్న రావణుడి బొమ్మలను పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించాం" అని తెలిపారు.ఢిల్లీ, సిర్సా ప్రాంతాల్లో కొన్నేళ్లుగా వేలాది దిష్టిబొమ్మలను తయారు చేస్తున్నట్లు భగత్ చెప్పారు. తమ లక్ష్యం డబ్బు సంపాదన కాదని.. పిల్లలకు రామాయణ ఇతిహాసాల గురించి వివరించడమేనని వెల్లడించారు. వీటి నిర్మాణంలో 20 మంది కుటుంబసభ్యులు సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. భారీ దిష్టిబొమ్మలను రూపొందించడానికి నెలల తరబడి కష్టపడుతున్నట్లు వివరించారు.

ఈ దిష్టిబొమ్మలను లక్షల రూపాయల విలువైన పటాసులతో అలంకరించారు. దసరా పండగ సందర్భంగా వచ్చే నెల 2వ తేదీన వీటిని పేల్చి పండగ సంబరాలను జరుపుకోనున్నారు. ఇక ఈ జిలేబీ మీసాల రావణుడు సోషల్ మీడియాలో వైరల్గా మారాడు. ఈ బొమ్మలతో సందర్శకులు సెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు.

## ఆత్మవిశ్వాసంతో ఆడారు..
## పాకిస్తాన్ పీచమణిచారు!

**- విజయంలో కోచ్, సెలెక్టర్ల పాత్ర కూడా కీలకం**

**- ఆసియా కప్ విజేతలకు ప్రశంసల పరంపర**





టీమిండియా తొమ్మిదోసారి ఆసియా కప్ చాంపియన్గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా, కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తం చేశారు. పాక్పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు.

ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్ను సులభంగా ఓడించారన్నారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారని పేర్కొన్నారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారన్నారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారని కొనియాడారు.

**తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదు: ఎంపీ శశిథరూర్**

పాకిస్థాన్ను ఫైనల్లో చిత్తు చేసిన టీమ్ ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్ నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. ఈ క్రమంలో ఆసియా కప్పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్ను ఎంపిక చేసిన సెలక్టర్లను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్ను సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్లో పోస్టు చేశారు.

పాకిస్థాన్పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ఫైనల్ పోరులో దాయాది జట్టుపై టీమ్ ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్కు చెమటలు పట్టించారు.

## వారికి రావణుడే దేవుడు

**గుజరాత్లోని ఆ దసరా పూజలు ప్రత్యేకం**



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దేశమంతటా ఏటా దసరా పండగ చేసుకుంటాం. విజయ దశమి రోజున సాయంత్రం ప్రజలంతా రావణ దహనం చేసి వేడుకలు నిర్వహించుకుంటారు. ఇది దేశంలో ఉన్న సంప్రదాయం. కానీ అక్కడ మాత్రం రావణ దహన కార్యక్రమం ఉండదు. అంతేకాదు రావణుడిని దేవుడిగా పూజించడం విశేషం. గుజరాత్లోని ఓ గ్రామంలో ఇలా గ్రామస్థులంతా రావణుడిని పూజిస్తారు. దహోద్ జిల్లాలోని గదోయ్ గ్రామంలో రావణుడిని ఆరాధిస్తారు. ఈ గ్రామంలోని ఓ చెట్టు కింద రావణుడు, మండోదరి పురాతన శిథిల విగ్రహాలు చాలా ఏళ్ల క్రితం అభ్యమయ్యాయి. విజయదశమి రోజున చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా ప్రజలు ఇక్కడికి తరలివచ్చి పూజలు నిర్వహిస్తారు. స్థానిక పురాణాల ప్రకారం.. వేల సంవత్సరాల క్రితం రావణుడు, మండోదరి ప్రయాణిస్తూ గదోయ్లోని చెట్టుకింద ఆగిపోయారని, ఆ తర్వాత ఆ ప్రాంతం ఆలయంగా వెలిసిందని స్థానిక ప్రజలు చెబుతుంటారు. రావణుడు, మండోదరి ఈ చెట్టు కింద విశ్రాంతి తీసుకున్నారని, ఆ తర్వాత రావణుడు ఈ ప్రాంతాన్ని పవిత్రంగా మార్చారని మరో కథ చెబుతోంది. ఈ ప్రాంతంలో భూమిలోపల ఒక భారీ ఆలయం ఉన్నట్లు అక్కడి ప్రజలు చెబుతుంటారు. ఆ గ్రామంలో రావణుడిపై ప్రజల విశ్వాసం పెరుగుతోంది.

## ఈసారి విదేశీ సినిమాలపై టారీఫ్‌లు

# 100 శాతం విధిస్తూ షాక్

### సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ పోస్ట్ : భారతీయ చిత్ర పరిశ్రమలపై ప్రభావం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌కు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. టారీఫ్‌లతో దెబ్బ మీద దెబ్బ కొడుతున్నారు. అమెరికాలో బాగా బిజినెస్ జరిగే రంగాలను ఆయన టార్గెట్ చేస్తున్నారు. వాటిపై 100 శాతం టారీఫ్‌లు విధిస్తున్నారు. తాజాగా అమెరికాలో విడుదల చేసే విదేశీ సినిమాలపై 100 శాతం టారీఫ్ విధించారు. అయితే అమెరికాలో నిర్మించిన చిత్రాలకు మాత్రం మినహాయింపునిచ్చారు. ట్రంప్ నిర్ణయంతో భారతీయ సినిమాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇక, సినిమా రంగంపై టారీఫ్‌లకు సంబంధించి డొనాల్డ్ ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్‌లో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో మన సినిమా బిజినెస్‌ను అమెరికా నుంచి దొంగిలిస్తున్నారు అని రాసుకొచ్చారు.




**ఓవర్సీస్ బిజినెస్‌పై ప్రభావం**

కాగా ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో తెలుగు సినిమాల పై పెద్దఎత్తున ప్రభావం పడనుంది. పెద్ద సినిమాలే కాకుండా చిన్న సినిమాలూ అమెరికాలో రిలీజ్ అయి కోట్లు కలెక్ట్ చేస్తున్నాయి. ఓవర్‌సీస్ సినిమా బిజినెస్‌తో మరీ ముఖ్యంగా అమెరికా బిజినెస్‌తో తెలుగు చిత్ర పరిశ్రమ చాలా లాభపడుతోంది. తొలి వారంలోనే చెప్పుకోదగ్గ స్థాయిలో కలెక్షన్లు రాబడుతున్నాయి. ట్రంప్ నిర్ణయంతో ఈ లాభాలకు గండిపడినట్లు అవుతుంది. ట్రంప్ తాజా నిర్ణయంతో విదేశీ సినిమాలు నష్టపోనున్నాయి. దీనిపై విదేశీ చిత్ర పరిశ్రమలు ఏ విధంగా స్పందిస్తాయో వేచిచూడాలి.

## లారెన్స్ బిష్ణోయ్..ఉగ్రవాద సంస్థ

- కెనడా ప్రభుత్వం ప్రకటన




ఒట్టావా: కెనడా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠాను ఉగ్రవాద సంస్థగా అధికారికంగా ప్రకటించింది. కెనడా ప్రజా భద్రతా శాఖ మంత్రి గ్యారీ ఆనందసంగరీ సోమవారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. దీంతో కెనడాలోని ఈ సంస్థ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుంది. ప్రజలు తమ ఇళ్లలో ఎలాంటి భయం లేకుండా సురక్షితంగా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, నేరాలను అదుపు చేసేందుకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా టెర్రరిస్ట్ సంస్థగా లారెన్స్ బిష్ణోయ్ ముఠాను ప్రకటించామని తెలిపారు. ప్రజల భద్రత ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని, కొన్ని వర్గాలను టార్గెట్ చేసుకుని హింస, భయోత్పాతం, బెదిరించడం వంటి చర్యలకు బిష్ణోయ్ గ్యాంగ్ పాల్పడుతోందని చెప్పారు. ఈ గ్రూప్‌ను లిస్టింగ్ చేయడం ద్వారా వాళ్ల నేరాలను మరింత శక్తివంతగా ఎదుర్కొంటామని తెలిపారు. ఇండియా మూలా ఉన్న అంతర్జాతీయ నేర ముఠాగా పేరున్న బిష్ణోయ్ గ్యాంగ్ కెనడా లో వేళ్లూనుకుంది. భారతీయ సంతతి జనాభా కూడా కెనడాలో గణనీ యంగా నివసిస్తోంది. ఈ క్రమంలో తమ పట్టు పెంచుకునేందుకు బిష్ణోయ్ ముఠా హత్యలు, కాల్పులు, దహనకాండలు, లూటీలు, బెదిరింపులు, బలవంతపు వసూళ్ల వంటి నేరపూరిత చర్యలకు పాల్పడుతోంది. ప్రముఖ కమ్యూనిటీ సభ్యులు, వాణిజ్య, సాంస్కృతిక నేతలను కూడా టార్గెట్ చేసుకుంటోంది. దీంతో పలు వర్గాల్లో అభద్రతా భావం నెలకొంది.



## పాక్ ప్రధానికి ఊహించని షాక్..

- పీఓకేలో తిరగబడ్డ ప్రజలు
- అవామీ యాక్షన్ కమిటీ నిరసన కార్యక్రమాలు
- విద్యుత్ ఛార్జీల తగ్గింపు, నిత్యావసరాలపై సబ్సిడీకి విజ్ఞప్తి
- నిర్మాణాత్మక సంస్కరణలకు డిమాండ్

పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు ఊహించని షాక్ తగిలింది. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు చేపట్టారు. అవామీ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. సోమవారం వందలాది మంది ప్రజలు వీధుల్లోకి వచ్చి ప్రధాని షరీఫ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసి ర్యాలీలు చేపట్టారు. ముజఫరాబాద్, రావల్ కోట్‌తో పాటు పలు ప్రాంతాల్లో స్కూళ్లు, షాపులు, ఇతర వ్యాపారాలు మూతపడ్డా యి. ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌కు పూనుకున్నారు. వీలైనంత త్వరగా నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకురావాలని షరీఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎలక్ట్రిసిటీ టారీఫ్‌లు తగ్గించాలని, నిత్యావసర వస్తువులపై సబ్సిడీ ఇవ్వాలని అడుగుతున్నారు. కాశ్మీర్ శరణార్థులకు కేటాయించిన 12 అసెంబ్లీ స్థానాలను కూడా తీసేయాలని పట్టుబడుతున్నారు. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్నికల హామీలను వీలైనంత త్వరగా నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసనల నేపథ్యంలో షరీఫ్ ప్రభుత్వం అలెర్ట్ అయింది. పరిస్థితులు చెయ్యి దాటి పోకుండా ఉండటానికి చర్యలు మొదలెట్టింది. పీఓకేలోని పలు ప్రాంతాల్లో ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేసింది. పెద్దఎత్తున భద్రతా దళాలను రంగంలోకి దించింది. పంజాబ్ నుంచి వేల మంది సైనికులు పీఓకేకు వెళ్లారు. శనివారం, ఆదివారం ప్రముఖ సిటీలకు వెళ్లే ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను ఆర్మీ మూసివేసింది. ఏఏసీ కీలక నేత షౌకత్ నవాజ్ మిర్ మాట్లాడుతూ మేము ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయటం లేదు. గత 70 ఏళ్లుగా మాకు అందకుండా పోతున్న ప్రాథమిక హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఇక ఏఏసీ నాయకులు, ప్రభుత్వానికి మధ్య చర్చలు జరుగుతున్నాయి. కానీ, చర్చలు మాత్రం ఓ కొలిక్కి రావటం లేదు.



## రూ.334 కోట్ల అవినీతి కేసులో

# చైనా మాజీ మంత్రికి మరణశిక్ష

బీజింగ్: భారీ మొత్తంలో లంచాలు స్వీకరించిన కేసులో చైనా వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మాజీ మంత్రి టాంగ్ రెంజియన్‌కు ఆ దేశ కోర్టు ఆదివారం మరణశిక్ష విధించింది. కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా కూడా పనిచేసిన టాంగ్ 2007 నుంచి 2024 వరకు కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో నిర్వర్తించిన వివిధ పదవులను ఉపయోగించుకుని వ్యాపారాలు, ప్రాజెక్టు కాంట్రాక్టులు, ఉద్యోగ బదిలీలు వంటి విషయాల్లో ఇతరులకు సహకరించి, బదులుగా సుమారు రూ.334 కోట్ల విలువైన నగదు, ఆభరణాలు స్వీకరించారని కోర్టు తెలిపింది. టాంగ్ చేసిన నేరాలు దేశం, ప్రజల ప్రయోజనాలకు తీవ్రమైన నష్టం కలిగించాయని, అందువల్ల ఆయన మరణ శిక్షకు అర్హుడని తీర్పులో పేర్కొంది. అయితే టాంగ్ తన నేరాలను అంగీకరించడంతో రెండేళ్ల పాటు శిక్షను నిలిపివేస్తూ ఉపశమనం కల్పించింది. 2012లో షీ జిన్‌పింగ్ చైనా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత చేపట్టిన ఇప్పటివరకు సుమారు 10 లక్షలకు పైగా అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. దాంతో అవినీతి చేయాలంటే భయంతో వణికిపోతున్నారు.



# టర్కీ దేశంలో తేళ్ల పెంపకం





కోళ్ల పెంపకం, పొట్టేళ్ల పెంపకమే కాదు తేళ్లను కూడా పెంచుతున్నారు. ఇది నిజం.. టర్కీలోని శాన్లియుర్ఫా అనే ప్రాంతంలో ఈ తేళ్ల పెంపకం జరుగుతోంది. మెటిన్ ఒరెన్లర్ అనే వ్యక్తి తన పొలంలో తేళ్లను పెంచుతున్నాడు. ఇతను 2020లో 550 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ తేళ్ల పెంపకాన్ని ప్రారంభించా డట. కోళ్ల తరహాలో తేళ్లను పెంచుతున్నా కూడా.. ఇవి ప్రమాదకరం కావడంతో ప్రత్యేకంగా తయారు చేసిన ప్లాస్టిక్ బాక్సుల్లో వీటిని పెంచుతున్నారు. ఇతడి పొలంలో మొత్తం 20,000 కంటే ఎక్కువ తేళ్లు ఉన్నాయట. ఒక్కో తేలు రోజుకు 2 మిల్లీ గ్రాముల విషాన్ని అందిస్తుందని ఈ పొలం యజమాని చెబు తున్నాడు. రోజూ తన పొలంలో 2 గ్రాముల విషాన్ని తీస్తున్నట్లు చెప్పాడు. తేళ్ల పెంపకం ఎంతో ప్రమాదకరమైన పని అయినా.. ఇందులో మంచి లాభం ఉండడంతో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నట్లు చెబుతున్నాడు.

**లీటరు విషం రూ.కోట్లలో..**

మెటిన్ ఒరెన్లర్ తన పొలంలో ఆండ్రోక్టోనస్ టర్కియెన్సిస్ జాతికి చెందిన తేళ్లను పెంచుతున్నాడు. ఈ జాతి తేళ్లు ఆగ్నేయ టర్కీ లో మాత్రమే ఎక్కువగా కనిపిస్తాయట. ఈ తేలు విషంలో నొప్పితో పాటూ వృద్ధాప్య లక్షణా లను తగ్గించే యాంటీబయాటిక్ లక్షణా లు ఉన్నాయట. అందుకే ఈ విషం ఒక లీట ర్ 10 మిలియన్ డాలర్లు (సుమారు రూ.88 కోట్లు) ధర పలుకుతోం దని ఒరెన్లర్ చెబుతున్నాడు. ఈ తేలు విషం యాంటీయబాటిక్స్ మందులతోపాటూ సౌందర్య ఉత్పత్తుల తయారీల్లోనూ వాడతారట. వైద్య కంపెనీలు ఈ విషాన్ని క్యాన్సర్ చికిత్స కోసం ఉపయోగిస్తాయని తెలుస్తోంది. మరోవైపు ఈ విషంతో టర్కీలో యాంటీ-విషం తయారీ చేపడతారట. ప్రత్యేకంగా తయారు చేసిన పట్టకార్లు ఉపయోగించి విషాన్ని బయటికి తీస్తారని చెబుతున్నారు. బయటికి తీసిన విషాన్ని ఓ కంటైనర్‌లో వేయగా.. అది వెంటనే ఘనీభ వించి పొడిగా మారు తుందట. నాణ్యత పరీ క్షల తర్వాత ఈ విషాన్ని ఎగుమతి చేసేందు కు ప్యాకింగ్ చేస్తారట.

**ఎక్కడికి తరలిస్తారంటే..**

టర్కీలో పోగు చేసిన ఈ తేలు విషాన్ని.. ఫ్రాన్స్, యూకే, జర్మనీ స్విట్జర్లాండ్ తదితర యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు యజమాని మెటిన్ ఒరెన్లర్ తెలిపాడు. అక్కడ ఈ విషాన్ని ఔషధ, సౌందర్య పరిశ్రమల్లో వాడుతుంటారని చెప్పాడు. తేళ్లను పెంచుకోవడం కోసం టర్కీ ప్రభుత్వం నుంచి పొలాలకు లైసెన్స్ పొందాల్సి ఉంటుందని చెప్పాడు. టర్కీ, మెక్సికో, బ్రెజిల్ వంటి దేశా ల్లో మాత్రమే తేళ్ల పెంపకం చేపడుతుంటారని తెలిపాడు.

# అభిషేక్‌కు బహుమతిగా అద్భుతమైన కారు




ఆసియా కప్ ఫైనల్ మినహా టోర్నీ మొత్తం అద్భుతంగా ఆడిన భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ' అవార్డు దక్కింది. అతడు 7 మ్యాచుల్లో 314 పరుగులు చేసి, టాప్ స్కోరర్‌గా నిలిచాడు. దానికింద బహుమతిగా 'హవల్ హెచ్ 9' కారు అతడిని వరించింది. ఆ కారు విశేషాలు చాలా ఉన్నాయి.

ఎలాంటి కఠిన పరిస్థితుల్లోనైనా తట్టుకొనేలా అధునాతన సాంకేతికతతో చైనాకు చెందిన గ్రేట్ వాల్ మోటార్ (జీడబ్ల్యూఎం) సంస్థ హవల్ బ్రాండ్ కారును రూపొందించింది. ఈ ఎస్‌యూవీలో 2.0 లీటర్ టర్బోఛార్జ్ 4 సిలిండర్ గ్యాసోలిన్ ఇంజిన్ ఉంటుంది. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ప్రత్యేకమైన ఫీచర్లు ఉన్నాయి.

ఆరు ఎయిర్‌బ్యాగ్‌ల సౌకర్యంతో పాటు బ్లయిండ్ స్పాట్ డిటెక్షన్ సదుపాయం ఉంది. అడాప్టివ్ క్రూజ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ పరిస్థితిని బట్టి వేగం సర్దుబాటు అవుతుంది. 360 డిగ్రీస్ వ్యూ కెమెరాతో పాటు ఆటో, ఎకో, స్పోర్ట్, సాండ్, స్నో, మడ్ వంటి డ్రైవ్ మోడ్స్ ఉన్నాయి. అలాగే 14.6 అంగుళాల టచ్‌స్క్రీన్ డిస్‌ప్లే, 10–స్పీకర్ సౌండ్ సిస్టమ్ సౌలభ్యం కూడా ఉంది. కూలింగ్ కోసం సీట్ వెంటిలేషన్, రిఫ్రెష్ డ్రైవింగ్ కోసం మసాజ్ ఫీచర్ ఉన్నాయి. హవల్ సౌదీ అరేబియా వెబ్‌సైట్ ప్రకారం దీని ధర మన ఇండియన్ కరెన్సీలో రూ.33,60,658గా ఉంది.

# ట్రోఫీని వెంట తీసుకెళ్లడేమిటి?

## - ఏసీసీ అధ్యక్షుడు నక్వీపై బీసీసీఐ ఆగ్రహం



ఆసియాకప్‌ను తన వెంట తీసుకెళ్లిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు, పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చీఫ్ మోసిన్ నక్వీ వ్యవహారంపై ఇప్పుడు పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. టీమ్ ఇండియా ఆసియా కప్పును నెగ్గినా సరే ట్రోఫీని మైదానంలో లేకుండా తన హోటల్ రూముకు తీసుకెళ్లిపోయాడని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఆరోపించారు. ట్రోఫీని నక్వీ తనతోపాటు పట్టుకుపోయారని, అలా చేసే హక్కు అతడికి ఎక్కడిదని ఘాటుగా స్పందించారు. పాకిస్థాన్‌తో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో విజేతగా నిలిచినప్పటికీ నక్వీ చేతులమీదుగా ట్రోఫీని తీసుకోకూడదని భారత్ భావించింది. యూఏఈ బోర్డు వైస్ ప్రెసిడెంట్ ఖలీద్ చేతులమీదుగా తీసుకుంటామని పేర్కొంది. కానీ, నక్వీ మాత్రం ట్రోఫీతో పారిపోయాడంటూ బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏసీసీ చైర్మన్ నుంచి మేం ట్రోఫీని తీసుకోకూడదని నిర్ణయించాం. పాకిస్థాన్ ప్రభుత్వంలో ఆయన సీనియర్ నాయకుడు. అలాంటప్పుడు ఎందుకు తీసుకుంటాం? వేదిక పంచుకోవడం జరగదు. కానీ, భారత జట్టుకు ట్రోఫీ ఇవ్వకపోవడం సరైంది కాదు. ఆయన చేతులమీదుగా తీసుకోవడం లేదంటే ట్రోఫీ వద్దని కాదు. తనతోపాటు తీసుకెళ్లే హక్కు అతనికి లేదు. ఇదంతా పిల్ల చేష్టల వ్యవహారం. టీమ్ ఇండియా ఆడిన తీరు అద్భుతం. కానీ, ఏసీసీ చైర్మన్ మాత్రం మనకు ట్రోఫీ ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే కనిపించారు. అందుకే, ట్రోఫీని, మెడల్‌ను ఆయన హోటల్ రూముకు తీసుకెళ్లారు. తప్పకుండా ఈ విషయంపై మేం ఐసీసీకి ఫిర్యాదు చేస్తాం. ట్రోఫీని, మెడల్‌ను త్వరలోనే పంపిస్తారని భావిస్తున్నా. ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంపై నిరసన తెలుపుతామని సైకియా స్పష్టం చేశారు.

# టీమిండియాకు రూ.21 కోట్ల నజరానా

పాకిస్థాన్‌ను ఫైనల్లో చిత్తు చేసిన టీమ్ ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలిచింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో భారత్ ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో టీమిండియాపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. భారత క్రికెట్ బోర్డు కూడా తమ సంతోషాన్ని ఆటగాళ్లతో పంచుకొనేందుకు కీలక ప్రకటన చేసింది. విజేతగా నిలిచిన భారత జట్టుకు రూ.21 కోట్ల నజరానాను ప్రకటించింది. ఈ మొత్తాన్ని ఆటగాళ్లతో పాటు సహాయక సిబ్బందికి అందించనుంది. ఈ మేరకు బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు.


**టైటిల్ నెగ్గినందుకు..**

ఆసియా కప్ సొంతం చేసుకున్న భారత్‌కు ఏసీసీ రూ.2.65 కోట్లను ప్రైజ్‌మనీగా ఇచ్చింది. రన్నరప్ గా నిలిచిన పాకిస్థాన్‌కు రూ.66.75 లక్షలు దక్కాయి. గత ఆసియా కప్ పోలిస్తే ఈసారి విజేతకు అదనంగా 50వేల డాలర్లు దక్కింది.




# టీమిండియా ఆట భేష్

## - ప్రముఖుల అభినందనలు



దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించిన ఆసియాకప్ –2025 విజేత టీమిండియాపై ప్రశంసల వర్షం కురుస్తోంది. మొత్తంమీద తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్ ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్ ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

***గర్వించదగ్గ క్షణం: జైషా***



భారత జట్టు విజయంపై ఐసీసీ చైర్మన్ జై షా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్ ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్ ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు' అని జైషా పేర్కొన్నారు

***వెల్ డన్ ఇండియా: సౌరభ్ గంగూలీ***



టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో అద్భుతంగా రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతంగా ఆడారని ప్రశంసించాడు.

***తిలక్ వర్మ అద్భుతం: మహ్మద్ కైఫ్***



టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుల్లో భారత జట్టును అభినందించాడు. వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్ మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు. పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది. తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్లో పాకిస్థాన్‌పై టీన్‌ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణిస్తున్నాడని కైఫ్ ప్రశంసించాడు.

***అజేయంగా: రాజీవ్ శుక్లా***



ఆసియా కప్ 2025ను టీమ్ ఇండియా కైవసం చేసుకోవడం పై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. ఆసియా కప్‌లో ఓటమి అనేది లేకుండా చివరి వరకు అజేయంగా నిలిచి కప్పు గెలిచిందని ప్రశంసించాడు. పాకిస్థాన్‌పై 3–0తో గెలిచిన టీమ్ ఇండియాకు అభినందనలు. తిలక్ వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు' అని రాజీవ్ శుక్లా కొనియాడాడు.

# ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్ దూబే



పాకిస్థాన్‌తో జరిగిన ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. తొలుత పాక్‌ను 146 పరుగులకే కట్టడి చేసిన భారత్ .. లక్ష్యాన్ని ఐదు వికెట్లు కోల్పోయి రెండు బంతులు మిగిలుండగానే ఛేదించింది. ఇక, ఎప్పట్లానే మ్యాచ్ అనంతరం ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేసే కార్యక్రమాన్ని టీమ్ మేనేజ్మెంట్ కొనసాగించింది. ఈ కీలక పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన శివమ్ దూబె.. ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. టీమ్ ఇండియా సహాయక బృందంలోని ఫిజియో థెరపిస్ట్ కమలేశ్ జైన్.. దూబెకు మెడల్ అందజేశాడు. అనంతరం శివమ్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనకెంతో ప్రత్యేకమని పేర్కొన్నాడు. మ్యాచ్లో తొలి ఓవర్ వేసేందుకు అవకాశమిచ్చిన కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్యకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. ఇన్నింగ్స్ మొదటి ఓవర్ వేయడానికి ముందు చాలా ఒత్తిడికి గురయ్యానని, భయపడ్డానని దూబె అన్నాడు. కేవలం బౌలింగ్‌పైనే దృష్టి పెట్టడంతో మ్యాచ్ సాగుతున్న కొద్దీ ఒత్తిడి దూరమైందన్నాడు. పాక్ ఇన్నింగ్స్‌లో తొలి ఓవర్ వేసిన దూబే.. నాలుగు పరుగులే ఇచ్చాడు. తన తర్వాతి ఓవర్లో ఎనిమిది పరుగులు ఇచ్చాడు. దబే పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు బ్యాటింగ్‌లోనూ (33: 22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్ లు) విలువైన పరుగులు చేశాడు. దూబే ఫైనల్లోనే కాకుండా మిగతా మ్యాచ్‌ల్లోనూ అవకాశం వచ్చిన ప్పుడల్లా ఇటు బంతితో, అటు బ్యాట్‌తో జట్టుకు అండగా నిలిచాడు.

# చెక్కు విసిరేసి..

# పాక్ కెప్టెన్ అనుచిత ప్రవర్తన

ఆసియా కప్ విజేతగా నిలిచిన భారత్.. ఏసీసీ చైర్మన్‌గా ఉన్న పీసీబీ చైర్మన్ మోసిన్ నక్వీ చేతులమీదుగా ట్రోఫీని తీసుకోలేదు. దీంతో భారత జట్టుపై పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా నోరుపారేసుకున్నాడు. క్రికెట్‌ను టీమిండియా ఆగౌరవపరిచిందని వ్యాఖ్యానించాడు. తీరా చూస్తే తరువాత అతడు చేసిన ఓ ఘనకార్యం తీవ్ర విమర్శలకు దారితీసింది. అలాగే మ్యాచ్ అనంతరం ప్రెజెంటేషన్ కార్యక్రమంలో వ్యవహరించిన తీరూ విమర్శలపాలయింది.

ట్రోఫీ ప్రెజెంటేషన్ సమయంలో తొలుత విజేతకు ట్రోఫీ, చెక్ అందజేస్తారు. కానీ, టీమిండియా తీసుకోలేదు. ఏసీసీ అధ్యక్షుడిగా పాకిస్థాన్‌కు చెందిన మోసిన్ నక్వీ ఉండటంతో అతడి చేతుల మీదుగా ట్రోఫీ తీసుకునేందుకు తిరస్కరించింది. ఆ తర్వాత రన్నరప్ పాకిస్థాన్ తమ ప్రైజ్‌మనీ చెక్కును తీసుకోవాలి. దీంతో పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా పోడియం మీదకు వచ్చాడు. చెక్ తీసుకొని ఆ తర్వాత అక్కడి కామెంటేటర్ తో మాట్లాడేందుకు వెళ్లాడు. ఇక్కడే సల్మాన్ అఘా ప్రవర్తించిన తీరు విమర్శలకు గురైంది. సాధారణంగా ఆ డమ్మీ చెక్‌ను తీసుకున్నాక.. పక్కన ఉన్నవారికి ఇవ్వడమో లేదా తమతోపాటు తీసుకెళ్లడం చేస్తారు. అలా కుదరకపోతే కనీసం దాన్ని ఓ పక్కన పెడతారు. సల్మాన్ మాత్రం దానిని దూరంగా గిరాటేశాడు. భారత్ క్రీడాస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరించిందని వ్యాఖ్యానించిన సల్మాన్ ఇలా చేయడం సరైనదేనా అనే విమర్ధలు వచ్చాయి.

**బహిరంగంగానే ఉగ్రవాదులకు మద్దతు**

ఫైనల్ తర్వాత నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో భారత సారథి సూర్యకుమార్ యాదవ్ తన మ్యాచుల ఫీజును భారత ఆర్మీకి ఇస్తున్నట్లు ప్రకటించాడు. దీంతో పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా కూడా అదే బాట పట్టాడు. తమ జట్టు మొత్తం మ్యాచ్ ఫీజును ఆపరేషన్ సిందూర్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఇస్తామని ప్రకటించాడు. దీంతో ఇది కదా పాక్ 'అసలు రూపం' అని సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. ఆపరేషన్ సిందూర్‌లో మృతి చెందినవారు ఉగ్రవాదులేనన్న సంగతి ప్రతిఒక్కరికీ తెలుసు. అంటే, ఉగ్రవాదానికి తమ మద్దతు ఉంటుందని ఈ చర్యతో పాకిస్థాన్ బహిరంగంగానే చెప్పిందనే విమర్శలు వస్తున్నాయి. ఇలాఉంటే సూపర్ –4 మ్యాచ్‌లో హారిస్ రవూఫ్.. భారత యుద్ధ విమానాలు కూల్చేశామనే హావభావాలు ప్రదర్శించడంతో మ్యాచ్ ఫీజులో జరిమానా ఎదుర్కొన్నాడు. ఏసీసీ చీఫ్ గా ఉన్న మోసిన్ నక్వీ పాక్ పేసర్ చేష్టలను ఖండించకపోగా.. జరిమానా మొత్తం తన వ్యక్తిగత ఖాతా నుంచి చెల్లిస్తానని చెప్పారు. ఇప్పుడు ఆ జట్టు సారథి ఏకంగా 'ఉగ్రవాద' అనుకూలురకు సొమ్ము ఇస్తాననడం భారత అభిమానుల ఆగ్రహానికి కారణమైంది.



చైతన్య రథం సినిమా
మంగళవారం 30 సెప్టెంబర్ 2025 17

# రూ.200 కోట్ల క్లబ్‌లోకి ఓజీ




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన ‘ఓజీ’ సినిమా నాలుగు రోజుల్లో రూ.200 కోట్ల క్లబ్లోకి చేరింది. ప్రపంచవ్యాప్తంగా రూ.252 కోట్లకు పైగా (గ్రాస్) వసూలు చేసిందని నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టర్ విడుదల చేసింది. విడుదలైన రోజే రూ.154 కోట్లకుపైగా కలెక్షన్స్ రాబట్టింది. ఫస్ట్ డే అత్యధిక వసూలు చేసిన టాప్-10 భారతీయ సినిమాల జాబితాలో ‘ఓజీ’ చోటు దక్కించుకుంది. టాలీవుడ్ నుంచి ఏడో చిత్రమిది.

ఈ నెల 25న బాక్సాఫీసు ముందుకొచ్చింది. కొన్నాళ్లుగా అభిమానులు పవన్ నుంచి ఎలాంటి సినిమానైతే ఆశించారో అదే ‘ఓజీ’. సుజీత్ తెరకెక్కించిన ఈ గ్యాంగ్ స్టర్ డ్రామా మూవీలో పవన్.. ఓజాస్‌గంభీరగా నటించిన సంగతి తెలిసిందే. ఆయుధాలను ఆయన వినియోగించిన తీరు, పవర్‌ఫుల్ డైలాగ్స్, స్టయిలిష్ లుక్స్, నేపథ్య సంగీతం.. ఇలా ఎన్నో అంశాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. మరికొన్ని రోజుల్లో విజయోత్సవ వేడుకను నిర్వహించేందుకు చిత్ర బృందం ప్లాన్ చేసిందని, పవన్ కల్యాణ్ కూడా పాల్గొంటారని సమాచారం.

**ప్రత్యేక గీతం.. అదనం!**

ఈ సినిమాలో హీరోయిన్ నేహాశెట్టి ఓ ప్రత్యేక గీతంలో నటించారు. కానీ, పలు కారణాల వల్ల ఆ పాటను సినిమా నుంచి తొలగించారు. దానిని మళ్లీ యాడ్ చేస్తున్నట్టు సంగీత దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.




## రాజాసాబ్ ట్రైలర్ వచ్చేసింది.

ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘ది రాజాసాబ్’. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ కథానాయికలు. సంజయ్‌దత్, జరీనా వాహబ్, సముద్రఖని, బోమన్ ఇరానీ కీలక పాత్రధారులు. హారర్ థ్రిల్లర్‌గా టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం జనవరి 9న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రభాస్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ‘ది రాజా సాబ్’ ట్రైలర్ వచ్చేసింది. ఆసక్తికరంగా సాగిన ఈ ట్రైలర్ ఆకట్టుకుంటోంది.

## ఫుల్ స్వింగ్‌లో ‘ఏఏ 22’



అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందు తోన్న విషయం తెలిసిందే. ‘ఏఏ 22’గా ఇది ప్రచారంలో ఉంది. ఇప్పటికే ఈ సినిమా కోసం హాలీవుడ్ ప్రముఖులు వర్క్ చేస్తున్నారు. తాజాగా ఓ జపనీస్ కొరియో గ్రాఫర్ దీనిపై పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం దీని చిత్రీకరణ ఫుల్‌స్వింగ్‌తో సాగుతోంది. జపనీస్ కొరియో గ్రాఫర్ హోకో దీని బీటీఎస్ ఫొటోలను పంచుకున్నారు. ఈ ప్రాజెక్ట్ ఊహించిన దానికంటే గొప్పగా ఉంటుందని తెలిపారు. దీంతో అభిమాను ల్లో జోష్ పెరిగింది.

అల్లు అర్జున్, అట్లీలతో దిగిన ఫొటోల ను పంచుకున్న హోకో.. "భారతీయ సినిమాకు వర్క్ చేయాలని ఎప్పటినుంచో ఆసక్తిగా ఉన్నా. ఏఏ 22 కోసం నెల రోజులు వర్క్ చేశా. టీమ్ అంతా దీని కోసం ఎంతో కష్టపడింది. భారీస్థాయిలో ఇది రానుంది. ఇంతకుమించి దీని గురించి ఇప్పుడే మాట్లాడలేను" అంటూ కొన్ని బీటీఎస్ ఫొటోలను పంచుకున్నారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాలో అల్లు అర్జున్ మరో హుక్ స్టెప్‌తో అదరగొట్టడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

పునర్జన్మల కాన్సెప్ట్ తో ముడిపడి ఉండే సైన్స్ ఫిక్షన్ మూవీగా ఇది రూపొందుతున్నట్లు ప్రచారం జరుగు తోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతోపాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కు పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో రూపొందుతున్న ఈ చిత్రంలో ముగ్గురు కథానాయికలు సందడి చేయనున్నారు. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైన విషయం తెలిసిందే.

## రామాయణకు ఎంపిక కాలేదు



భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కు తున్న చిత్రం ‘రామాయణ’. ఈ సినిమా విషయంలో తనపై వచ్చిన రూమర్స్‌పై కన్నడ నటి శ్రీనిధి శెట్టి స్పందించారు. ఈ చిత్రంలో సీత పాత్రకు తానూ ఆడి షన్ ఇచ్చానని, కానీ ఎంపిక కాలేదని స్పష్టం చేశారు.ఆ సినిమా ఆడిషన్ కోసం బాలీవుడ్ నుంచి అవకాశం రావ డమే తనకు గొప్ప విషయమన్నారు.కొత్త సినిమా‘తెలుసు కదా’ ప్రమో షన్స్‌లో పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఈవిషయంపై క్లారిటీ ఇచ్చారు. ‘కేజీయఫ్ 1’, ‘కేజీయఫ్ 2’ సినిమాలతో యశ్, శ్రీనిధి శెట్టి హిట్ పెయిర్‌గా నిలిచిన సంగతితెలిసిందే.అలాంటి తాము రావణుడు, సీతగా కనిపిస్తే ప్రేక్షకులు జీర్ణించుకోలేరని శ్రీనిధి శెట్టి చెప్పినట్టుగా కొన్ని రోజుల క్రితం ప్రచారంలో జరిగింది.రూ.4వేల కోట్ల బడ్జెట్‌తో నిర్మాత నమిత్‌మల్హోత్రా ఈసినిమాని నిర్మిస్తున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. ఈ సినిమా తొలి భాగం 2026 దీపావళికి,రెండో భాగం 2027 దీపావళికి విడుదల చేయను న్నారు. ‘హిట్ 3’తో టాలీవుడ్లో లోకి ఎంట్రీ ఇచ్చిన శ్రీనిధి రెండో తెలుగు సినిమానే ‘తెలుసు కదా’. సిద్ధు జొన్నలగడ్డ హీరో. రాశీఖన్నా మరో హీరోయిన్. ఈ రొమాంటిక్ డ్రామా మూవీతో కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు.

## థామా పాటలో రష్మిక అందాల ఆరబోత

ఈ మధ్యకాలంలో రష్మిక మందన్నా అందాల ఆర బోతకు హద్దు ఉండడం లేదు. పుష్ప 2లో వస్తున్నాయి పీలింగ్స్ సాంగ్‌లో రష్మిక అందాల ఆరబోత వేరే లెవెల్ అని చెప్పొచ్చు. ఇక బాలీవుడ్ సినిమా థామా కోసం మరోసారి రష్మిక రెచ్చిపోయింది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక జంటగా ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం థామా. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేష్ రావల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

డ్రాకులా కథల నేపథ్యంలో హర్రర్ కామెడీ సినిమా గా తెరకెక్కిన థామా అక్టోబర్ 21న రిలీజ్‌కు సిద్ధమౌ తోంది. ఇక రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమో షన్స్ మొదలుపెట్టిన మేకర్స్ తాజాగా ఈ చిత్రం నుంచి ఒక రొమాంటిక్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. తుమ్ మేరే నా హుయే అంటూ సాగిన ఈసాంగ్ ఆద్యంతం ఆకట్టు కుంటుంది. రష్మిక డిజైనర్ డ్రెస్‌లో అదిరి పోయింది. అందాలను ఆరబోస్తూనే స్టెప్స్‌తో అదరగొట్టేసింది. ప్రస్తు తం ఈ సాంగ్ నెట్టింట వైరల్‌గా మారింది.

**ట్రైలర్ విడుదల**

థామా హిందీ ట్రైలర్ ఇప్పటికేవిడుదలకాగా సోమ వారం తెలుగు ట్రైలర్ రిలీజైంది. హారర్ దృశ్యాలతో ట్రైలర్ అలరిస్తోంది.

# గొప్ప విజయం

## - టీమిండియాకు ప్రశంసలు






చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ‘ఆపరేషన్ సిందూర్ తర్వాతసొంతమైన ఈ విజయం క్రికెట్ అభిమానులతోపాటు భారతదేశంలోని ప్రజ లందరిలోనూ ఆనందంనింపింది. సినీ ప్రముఖులు టీమ్ ఇండియాను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఎక్స్ వేదికగా వరుస పోస్టు పెడుతున్నారు. గతంలో షోయబ్ అక్తర్ ‘వ్యాఖ్యల’ను గుర్తుచేస్తూ టీమ్ ఇండి యాకు అమితాబ్ బచ్చన్ అభినందనలు తెలిపారు. విజయాన్ని వర్ణించడానికి మాటల్లేవ్ అన్నారు.

**మరో సువర్ణాధ్యాయం: చిరంజీవి**

ఇండియా క్రికెట్ చరిత్రలోనే మరో సువర్ణాధ్యా యం అని మెగాస్టార్ చిరంజీవి ప్రశంసించారు. పాకిస్థాన్‌పై భారత్ ఘనవిజయం సాధించిన క్షణాలు అందరూ సెలబ్రేట్ చేసుకుంటున్నారన్నారు. ఈ విజయానికి ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడని కొనియాడారు.

**చారిత్రక విజయం: పవన్ కళ్యాణ్**

టీమ్ ఇండియా మరోసారి తన సత్తా చాటిందని ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభి నందించారు. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్‌ను టీమిండియా గెలుచుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సొంతమైంది. కచ్చితంగా ఇది భారతదేశానికి ముందస్తు దసరా బహుమతిగా పవన్ అభివర్ణించారు

**కంగ్రాట్స్ టీమ్ ఇండియా: మోహన్‌లాల్**

పాకిస్థాన్‌పై జరిగిన ఉత్కంఠ పోరులో భారత్ మెరిసిందని మళయాళ సూపర్‌స్టార్ మోహన్‌లాల్ ప్రశంసించారు. మెన్ ఇన్ బ్లూ అదరగొట్టారు. కంగ్రాట్స్ టీమ్ ఇండియా అంటూ అభినందనలు తెలిపారు.

**ఓటమి లేకుండా: మమ్ముట్టి**

ఇది అసలైన విజయం అని మళయాళ అగ్ర నటుడు మమ్ముట్టి అభినందించారు. ఒక్క ఓటమి కూడా లేకుండా టీమ్ ఇండియా కప్‌ను సొంతం చేసుకుంది. ఇలాంటి అద్భుతమైన విజయం సాధిం చిన టీమ్ ఇండియాను ఎంత ప్రశంసించాన తక్కువే అంటూ మమ్ముట్టి అభినందనలు తెలిపారు.

**సత్తా చాటిన టీమిండియా: నారా రోహిత్**

భారత్ మరోసారి పాకిస్థాన్‌పై సత్తా చాటిందని నారా రోహిత్ అభినందించారు. ప్రారంభం నుంచి ముగింపు వరకూ ఆధిపత్యం చెలాయిస్తూనే ఉంది. తిలక్ వర్మ అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. ఒత్తిడిలో కూడా ప్రతిభ కనబరిచాడు. పాకిస్థాన్‌ను ఓడించడం ఎప్పుడూ ప్రత్యేకమే. కానీ, ఈ టోర్నీలో వారిని మూడుసార్లు ఓడించడం నిజంగా గొప్ప విజయం. జట్టులోని ప్రతిఒక్కరూ అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చారంటూ అందరికీ నారా రోహిత్ అభినందనలు తెలిపారు.

ఆట అంటే ఇదీ అని పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా కొనియాడారు.ఆసియా కప్ గెలిచినం దుకు టీమ్ ఇండియాకు అభినందనలు తెలిపారు.

మనవాళ్లు అదరగొట్టారు.. కంగ్రాట్స్ ఇండియా అంటూ విజయ్ దేవరకొండ పోస్ట్ పెట్టారు.

అట్లుంటది మనఇండియాతోని..వాట్ ఏ మ్యాచ్.. అంటూ సిద్ధూ జొన్నలగడ్డ అభినందనలు తెలిపారు.